ఈనాడు
నిజామాబాద్
ఆదివారం 20 ఆగస్టు 2017 | 16 పేజీలు



నిజమే కల్తీ చేశారు

- పప్పులో రసాయనం కలిపారు
- నూనెలో 'సున్నా శాతం కొవ్వు' అంటూ తప్పుడు ప్రచారం

న్యూస్‌టుడే, నిజామాబాద్ నేరవిభాగం

జిల్లాలో ప్రత్యేక కార్యదళం తనిఖీలు నిర్వహించి సేకరించిన పప్పు, నూనె నమూనాలకు సంబంధించి ప్రయోగశాల నివేదికను వెల్లడించింది. పెసర పప్పు పూర్తిగా కల్తీ అని గుర్తించారు... అందులో అత్యంత హానికరమైన 'టార్ట్రాజిన్' (మిగతా 7లో)

పప్పు నమూనాలను సేకరిస్తున్న అధికారులు (దాచిన చిత్రం)

దోమకుట్టింది ప్రాణం తీసింది

పదిహేనేళ్ల బాలుడు..
అల్లారు ముద్దుగా పెంచుకొన్నారు..
ఉన్నతంగా చదివిస్తున్నారు.
ఇంతలో జ్వరంతో మంచనా పడ్డాడు...
డెంగీ కావడంతో కంగారు పడ్డారు..
పరుగున హైదరాబాద్‌కు తీసుకెళ్లారు..
లక్షలు వెచ్చించారు..
లాభం లేకుండాపోయింది..
వారి ఆశా కిరణం అనంత లోకాలకు వెళ్లింది..

దోమ ఆ ఇంట విషాదం నింపింది.

ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో మూడురోజులకిందట డెంగీతో పదిహేనేళ్ల కుర్రాడు మృతిచెందాడు. చేతికందిన కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీమున్నీరు అవుతున్నారు..


ఇకనైనా మేల్కొందాం..

దోమల నివారణ రోజు(నేడు)నుంచి అయినా
అప్రమత్తంగా ఉందాం..
ఇంట్లో చిన్న చిట్కాలు పాటిస్తే?
దోమల దండును పారదోలడం
ఏమాత్రం కష్టం కాదు..!!

మధ్యపేజీని చదవండి..!!!

– న్యూస్‌టుడే, ఆర్మూర్





ముద్ర ఆమోదిత పత్రాన్ని అందజేస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ

కొలువు మేళా

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హరిచరణ్ మార్వాడీ పాఠశాలలో శనివారం కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

వివరాలు... 3లో...



హాజరైన నిరుద్యోగులు



నగరంలో కురుస్తున్న వర్షం, నిలిచిపోయిన వాహనాలు

వరుణుడు కరుణించె

కురిసింది భారీ వర్షం • నగరంలో 7.2 సెంటీమీటర్ల నమోదు

నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: చాలా రోజుల తర్వాత జిల్లాను వరుణుడు కరుణించాడు. అల్పపీడనం కారణంగా రుతుపవనాలు ఉపందుకోవడంతో శనివారం ఉదయం నుంచి మొదలై మధ్యాహ్నానికి జోరందుకుంది. మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏకధాటిగా కురిసింది. నగరంలో 7.2 సెంటీమీటర్ల (మిగతా 7లో)



బియ్యం సన్నగా.. అన్నం దొడ్డుగా..

వివరాలు.. 2లో

నవ్యతగా నలుగురు మెచ్చగా



వివరాలు.. 10లో



అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలు!

వివరాలు.. 14లో

బియ్యం సన్నగా.. అన్నం దొడ్డుగా..

నిజామాబాద్ విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేద విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టింది. నిర్ణయం పెద్దదే అయినా, క్షేత్రస్థాయిలో మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. ఏడాది తిరగకుండానే బియ్యంతో తేడాలొస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమో..మాయాజాలమో కాని బియ్యం సన్నవే ఐనా వండిన తరువాత మాత్రం లావుగా తయారవుతున్నాయి. జిల్లాలోని పలు పాఠశాలల్లో ఈ సమస్య నెలకొంది. సన్న బియ్యంతో పథకం ప్రవేశపెట్టిన సర్కారు లక్ష్యం క్షేత్ర స్థాయిలో నీరుగారుతోంది.

తినడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 2,583 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 2,27,683 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఇందులో నిజామాబాద్‌లో 1,322 పాఠశాలలో 1,37,587 మంది విద్యార్థులు, కామారెడ్డి జిల్లాలో 1,261 పాఠశాలల్లో 90,106 మంది విద్యార్థులు ఉన్నారు. సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజన పథకానికి పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రతి నెల నాలుగు వేల క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేస్తున్నారు. బియ్యం చూసేందుకు సన్నగానే ఉంటున్నాయి, కానీ వండితే ముద్దగా, లావుగా అవుతుండటంతో విద్యార్థులు తినడానికి ఇష్టపడటం లేదని ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పేర్కొంటున్నారు.

రెండు నెలలుగా నాసిరకమే..

సన్న బియ్యం ప్రవేశపెట్టిన కొత్తలో బియ్యం బాగానే ఉన్నా, రెండు నెలల నుంచి నాసిరంగా ఉంటున్నాయని వాపోతున్నారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు 100 గ్రాములు, ఉన్నత పాఠశాల విద్యార్థికి 150 గ్రాములు అందజేస్తున్నారు. అలాగే ఒక్కో ప్రాథమిక విద్యార్థికి రూ. 4.13, ఉన్నత పాఠశాల విద్యార్థికి రూ. 6.18లను చెల్లిస్తున్నారు. అన్నం లావుగా మారడంతో ఒకసారి పెట్టుకున్న విద్యార్థులు రెండోసారి అడగడం లేదు. చాలా పాఠశాలల్లో వండిన అన్నం మిగిలిపోతుందని నిర్వాహకులు తెలుపుతున్నారు. మరో పక్క దొడ్డు బియ్యాన్ని పాలిష్ ద్వారా సన్నగా మార్చి పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలు పాఠశాలల్లో న్యూస్‌టుడే మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసిన బియ్యాన్ని పరిశీలించింది. చూడడానికి సన్నగానే కనిపిస్తున్నా వంట చేస్తే మాత్రం లావుగా తయారవుతున్నట్లు తేలింది.



ఈ చిత్రంలో బియ్యాన్ని చూపుతున్నది మత్తమాల ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనం నిర్వహకురాలు అంజవ్వ. బియ్యం చూడడానికి సన్నగానే వస్తున్నాయని, వండితే మాత్రం లావుగా అవుతున్నాయని చెబుతోంది.

బియ్యంలో వస్తున్న పురుగులు




ఈ చిత్రంలో తింటూ కనిపిస్తున్న విద్యార్థులు నిజామాబాద్‌లోని ఖిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని వారు. ఇక్కడ విద్యార్థుల కోసం సన్న బియ్యం పంపిణీ చేశారు. కాని వంట చేస్తే మెతుకులు లావుగా, ముద్దగా తయారవుతోంది. దీంతో విద్యార్థులు సక్రమంగా తినలేకపోతున్నారు. కొందరైతే భోజనం మధ్యలో నుంచి లేచిపోతున్నారు.



పురుగులు ఇలా..

నిజమే పురుగులొచ్చాయి

తాహిర్, నిర్వహకురాలు



మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తున్న సన్నబియ్యంలో చాలా వరకు లద్దెపురుగు, లక్కపురుగులు ఉంటున్నాయి. బియ్యం చూసేందుకు సన్నగా ఉన్నా వంట చేస్తే దొడ్డుగా, ముద్దగా అవుతుంది. దీంతో విద్యార్థులు తినేందుకు ఇబ్బందులు పడుతున్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దొడ్డుగా ఉన్న మధ్యాహ్న భోజనం

తినాలనిపించడం లేదు

సమత, విద్యార్థిని



పాఠశాలలో పెడుతున్న భోజనం తినాలనిపించడం లేదు. గతంలో చాలా బాగుండేది. నెల రోజులుగా అన్నం దొడ్డుగా, ముద్దలుగా అవుతుంది. పురుగులు కూడా వస్తున్నాయి. మెత్తగా, దొడ్డుగా ఉండటం వల్ల తినలేకపోతున్నాం.

అన్నం బాగుండటం లేదు

గంగారాం, ప్రధానోపాధ్యాయుడు, గండిమాసానిపేట



పాఠశాలలో వండుతున్న అన్నం బాగుండటం లేదు. సన్న బియ్యం చేతిలోకి తీసుకుంటే జారిపోతున్నాయి. ఉడికించిన తర్వాత దొడ్డుగా మారుతున్నాయి. విద్యార్థులు మొదటి సారి అన్నం పెట్టించుకున్న తర్వాత రెండోసారి దాదాపుగా అడగడం లేదు.

సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం

కృష్ణప్రసాద్, డీసీఎస్‌వో

ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నిర్దేశించిన సన్న బియ్యమే సరఫరా చేస్తున్నాం. వాటిని సరైన మోతాదులో వండక పోవడంతో దొడ్డుగా, మెత్తగా, ముద్దలుగా మారుతుంది. బియ్యం నమూనాలు సైతం తీసుకుంటున్నాం. దొడ్డు బియ్యం సరఫరా కావడం లేదు. ఎటువంటి అనుమానం వచ్చినా పురుగులు ఉన్నా, బస్తాను వెంటనే మార్చుకోవాలని సూచిస్తున్నాం.

ప్రాజెక్టులోకి స్వల్పంగా చేరిన వరద నీరు



కొత్తగా చేరిన నీటితో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

పోచంపాడ్ (మెండోరా), న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా వరదనీరు వస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి శనివారం తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి ప్రస్తుతం 1000 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు (90 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1054.90 అడుగులు (9.214 టీఎంసీలు) ఉందన్నారు. గతేడాది ఇదే రోజు ప్రాజెక్టులో 1075.20 అడుగులు (40.203 టీఎంసీలు) నీరు నిల్వ ఉండేదని ఆయన పేర్కొన్నారు.

గౌడ వధూవరులకు సువర్ణావకాశం



నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనాడు పెళ్లిపందిరి.నెట్ఆధ్వర్యంలో గౌడ కులానికి చెందిన కాబోయే వధూవరులకు సువర్ణావకాశం.. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతోంది. ఆసక్తి గల యువతీ, యువకులు, తల్లిదండ్రులు కాబోయే వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్‌తో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ఆదివారం (నేడు) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నవీన్,సెల్: 80085 51131కు సంప్రదించగలరు.

☛ నోట్: ఆధార్ కార్డు, ఫొటో, పూర్తి వివరాలను వాట్సప్ ద్వారా పంపించగలరు.

అటవీశాఖ అధికారి పోస్టులకు ఉచిత శిక్షణ

నిజామాబాద్ అర్బన్: అటవీశాఖ అధికారి పరీక్షకు సంబంధించి రెండు జిల్లాల్లో ఉన్న బీసీ అభ్యర్థులకు నిజామాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణనిస్తామని ఇన్‌చార్జి విమలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని కోరారు. పూర్తి వివరాల కోసం 86390 02255 నంబర్‌లో గాని, నేరుగా సుభాష్‌నగర్ నిర్మల హృదయ పాఠశాల ఎదురుగా ఉన్న పాత బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి: సీపీ

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: కమిషనరేట్‌లోని ముస్లిం ప్రజలందరు బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీపీ కార్తికేయ సూచించారు. కమిషనరేట్‌లోని ముస్లిం మత పెద్దలు, ప్రజలతో నగరంలోని లిబ్రా గార్డెన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దని, పోలీసు శాఖాపరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అనంతరం నగర మేయర్ సుజాత మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరంగా అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. అనంతరం ముస్లిం సోదరుల నుంచి సీపీ కార్తికేయ సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ఆనంద్ కుమార్, శివకుమార్, మోహన్, ఎస్‌బీ సీఐ వెంకన్న, డిప్యూటీ మేయర్ ఫహీం, సీఐలు, ఎస్సైలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులకు స్వాగతం

నిజామాబాద్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తులు రామ సుబ్రమణ్యన్, శంకర్ నారాయణలకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శనివారం జిల్లా కోర్టులో జరిగిన నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల న్యాయ సదస్సుకు ముఖ్య అతిథులుగా వచ్చిన ఇద్దరు న్యాయమూర్తులకు రెవెన్యూ విశ్రాంతి భవనంలో కలసి వారికి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది కిరణ్‌కుమార్‌గౌడ్, సీనియర్ న్యాయవాదులు గోవర్ధన్, ఆకుల రమేశ్, నీలకంఠరావు, రాజేందర్‌రెడ్డి, శ్రీహరి ఆచార్య, ఎర్రం గణపతి, దిలీప్, ప్రేమ్‌శాంతికుమార్, రాజు, విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తులను సన్మానించిన అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి



నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు



మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్

నిరుద్యోగులకు అండగా కేంద్ర ప్రభుత్వం: దత్తాత్రేయ

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హరిచరణ్ మార్వాడీ పాఠశాలలో ఉద్యోగ మేళాను నిర్వహించారు. దీనికి నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నిరుద్యోగుల తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దత్తాత్రేయ మాట్లాడారు. తన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 850 మేళాలు ఏర్పాటు చేశామని, తెలంగాణాలో ఆరు మేళాలు నిర్వహించామన్నారు. ఉద్యోగాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు పూర్తి చేసిన వారికి వారి నైపుణ్యం ఆధారంగా శిక్షణ అందించే చర్యలు చేపడుతున్నామని, రానున్న రోజుల్లో కోటి మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ మేళాలో సుమారు 100 కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఎంపికలు నిర్వహించాయి. తక్షణమే 150 మందిని పలు కంపెనీలు ఎంపిక చేసుకోగా, మరో 1300 మందికి ఆఫర్ లెటర్లు అందించారు. అనంతరం వివిధ బ్యాంకులు ముద్ర, ఉపాధి రుణాలు మంజూరు చేయగా దత్తాత్రేయ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమన్వయకర్త దిలీప్ కుమార్, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డితో పాటు ఇతర నేతలు అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణాలో ప్రత్యామ్నాయ శక్తిగా భాజపా

● త్వరలో పార్టీలో చేరనున్న జిల్లా ప్రముఖులు ● నిజామాబాద్ ఐటీఐ, ఈఎస్ఐ ఆసుపత్రికి నిధులు

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: తెలంగాణాలో భాజపా మరో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని కేంద్ర మంత్రి దత్తాత్రేయ అన్నారు. 2019లో అధికారమే లక్ష్యంగా జాతీయ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో జిల్లాలో పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈయన సమక్షంలో పార్టీలో చేరిన పలువురు నాయకులకు శాలువా కప్పి స్వాగతించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో ప్రజలు భాజపా పాలన కోరుకుంటున్నారని, నిజామాబాద్ జిల్లా నుంచి పలువురు ప్రముఖులు ఇప్పటికే భాజపాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే వారంతా భాజపా తీర్థం పుచ్చుకుంటారన్నారు. నిజామాబాద్ ఐటీఐని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేలా కృషి చేస్తానని, ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని ప్రకటించారు. ఈఎస్ఐ ఆసుపత్రిని విస్తరించే విషయమై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, దీనికి కూడా ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు ఇక్కడే వైద్య సేవలు అందేలా చేస్తానన్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజి కార్యాలయాలను ఆదర్శ ఉపాధి కేంద్రాలుగా మారుస్తామన్నారు. నిజామాబాద్ మీదుగా ముంబయి-కరీంనగర్ మధ్య కొత్త రైలు త్వరలో ప్రారంభం కానుందని, దీనికి రైల్వేశాఖ ఆమోదం తెలిపిందని, ఈ రైలు ప్రారంభమైతే నిజామాబాద్, కరీంనగర్ ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. రైతులు పసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ముఖ్య నేతలు కృషి చేయాలన్నారు. సెప్టెంబరు 17 విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండు చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, బీడీ వెల్ఫేర్ కమిటీ వైస్ ఛైర్మన్ లోక భూపతి రెడ్డి, ఆలూరు గంగారెడ్డి, నర్సింహ నాయుడు, టక్కర్ హన్మంత్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, గడ్డం ఆనంద్‌రెడ్డి, అమృత రెడ్డి, కల్పన, గద్దె భూమన్న, రషీద్, శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేయాలి

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేసి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి బండారు దత్తత్రేయ అన్నారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లోని ప్రగతిభవన్‌లో శనివారం సాయంత్రం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణలతో పాటు రెండు జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో రోడ్లు, కమ్యూనికేషన్ రంగాలకు సంబంధించిన పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసే విధంగా చూడాలని అన్నారు. ఉపాధి కూలీలకు వేతనాల చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రెండు జిల్లాల కలెక్టర్లు చెప్పడంతో ఆర్‌బీఐ అధికారులతో మాట్లాడి నగదు పంపిణీకి చర్యలు తీసుకుంటానని మంత్రి హామీనిచ్చారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న రెండు పడకల గదుల నిర్మాణానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ నిధుల వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో మంజూరైన గృహాలు ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గత సంవత్సరం సోయాబీన్ పంట నష్టానికి బీమా సంస్థలు ఇంతవరకు పరిహారం చెల్లించలేదని అధికారులు పేర్కొనడంతో సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో పసుపునకు మద్దతు ధర, మొక్కజొన్న ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రెండు పడకల గదుల నిర్మాణాన్ని వేగంగా చేపడతామని తెలిపారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని అక్టోబర్ 2వ తేదీకి పూర్తి చేసి జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటిస్తామన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ. వెనుకబడిన ప్రాంతంలో దాతలు వికలాంగులకు, బాలికలకు సహాయం కోసం ఏదైనా వస్తువులు కొనుగోలు చేసి ఇవ్వాలంటే 5 శాతం జీఎస్టీ పడుతుందని దీంతో దాతలు ఎవరూ ముందుకు రావడం లేదని ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లాలన్నారు. సమావేశంలో మంత్రి పీఎస్ యగేందర్, బీడీ కార్మికుల సంక్షేమ సంస్థ వైస్‌ఛైర్మన్ భూపతిరెడ్డితో పాటు పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, పక్కన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ

23న జనసేన పార్టీ శిబిరం

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: ఈ నెల 23న నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్స్‌లో ఈ శిబిరం ఉంటుందని, ఇప్పటికే తెలంగాణలోని ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో శిబిరాలు పూర్తి చేసినట్లు చెప్పారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని స్పీకర్లు, అనలిస్టులు, కంటెంట్ రైటర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారందరికి ఈమెయిల్, చరవాణి సందేశం పంపడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకోని వారు శిబిరం వేదిక వద్ద నేరుగా పేరు నమోదు చేసుకోవచ్చని, జిల్లా ప్రజలందరు భాగస్వాములు కావాలని పవన్ కళ్యాణ్ కోరారు.

మంచాల జ్ఞానేందర్‌కు సన్మానం

ఖలీల్‌వాడి, న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న మంచాల జ్ఞానేందర్‌ను కేంద్ర మంత్రులు సన్మానించారు. శుక్రవారం రాత్రి శ్రీ సాయిచందన కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలోజరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు హన్స్‌రాజ్ గంగారాం, దత్తాత్రేయలు జ్ఞానేందర్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో భాజపా శాసనసభ్యులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతులు

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రికి వినతులు వెల్లువెత్తాయి. పలు సంఘాలు, కార్మికులు, పార్టీ నాయకులు మంత్రిని కలిశారు. అనంతరం తమ వినతలు అందజేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 341ని సవరించి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేనుకుంట నాంపల్లి కోరారు. కార్యక్రమంలో రాంచందర్, సురేష్, రవి, కుమార్, రవీందర్, మోహన్, పోశెట్టి, రాజేశ్ పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరంలోని బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేబర్ రైట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు.

బోధన్

నాయీబ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఏర్పాటు

కోస్లీ(నవీపేట గ్రామీణం): మండలంలోని కోస్లీలో శనివారం నిర్వహించిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘ సమావేశంలో కోస్లీ, మిట్టాపూర్, నందిగామ, రాంపూర్, యంచ గ్రామాలకు కలిపి నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నాగేశ్, అధ్యక్షుడిగా గంగారాం, ఉపాధ్యక్షుడిగా పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా నరేశ్, కోశాధికారిగా నవీన్, సలహాదారుడిగా లింగన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మణ్, గంగాధర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రెంజల్: రెంజల్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు బలరాం తెలిపారు. ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతిలో 8, ఏడో తరగతిలో 2, ఎనిమిదో తరగతిలో 1, పదిలో 13 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. అలాగే కళాశాల స్థాయిలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 21, బైపీసీలో 9, సీఈసీలో 9 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గలవారు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్త శ్రీపాద్

విజ్ఞాన భారతి ప్రయోగాత్మకత నైపుణ్య సమావేశం

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆచన్‌పల్లి ఇందూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో జాతీయ ప్రయోగాత్మకత నైపుణ్య అవగాహన సదస్సు నిర్వహించారు. డివిజన్‌లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారంగా సదస్సు నిర్వహించి సైన్స్ పాఠ్యాంశం దృశ్య రూపకంలో విద్యార్థులకు అవగాహన కల్పించి పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సైన్స్ పరిశోధన కేంద్రంలో, సైన్స్ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు తిలకించేందుకు అనుమతిస్తుందని కార్యక్రమ జిల్లా సమన్వయకర్త శ్రీపాద్ సూచించారు. నేటి సాంకేతిక కాలంలో విద్యార్థులు సైన్స్‌పట్ల అవగాహన పెంచుకుని నైపుణ్యాలు ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కొడాలి కిషోర్, డైరెక్టర్ రాజశేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు తెలుసుకుంటున్న కిషన్ రెడ్డి

నీలా బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: రెంజల్ మండలం నీలా గ్రామంలో జరిగిన ఘర్షణలో గాయపడిన బాధితులను భాజపా శాసనసభా పక్షనేత కిషన్ రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు బాధితుల్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆసుపత్రి అధికారులను కోరారు. కిషన్ రెడ్డి వెంట పార్టీ నాయకులు వెంకట్ రామ్‌జీ, శ్యాం సుందర్‌జీ తదితరులు ఉన్నారు.

కమ్మ వధూవరులకు సువర్ణావకాశం



నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో కమ్మ కులానికి చెందిన కాబోయే వధూవరులకు సువర్ణావకాశం.. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతోంది. ఆసక్తి గల యువతీ,యువకులు, తల్లిదండ్రులు కాబోయే వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ తో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఆదివారం(నేడు) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు చిరునామా: శ్రీనివాస నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం, బోధన్-503185లో లేదా, నవీన్, సెల్: 80085 51131కు సంప్రదించగలరు.

★ **నోట్:** ఆధార్ కార్డు, ఫొటో, పూర్తి వివరాలను వాట్సప్ ద్వారా పంపించగలరు.

రిక్షా నడిపించే వారు కావాలి..!

☛ ఇచ్చారు.. మూలనపడేశారు ☛ చెత్త సేకరణలో చిత్త శుద్ధి కరవు

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే

'రిమ్‌జిమ్ రిమ్‌జిమ్ హైదరాబాద్.. రిక్షావాల జిందాబాద్.. మూడు చక్రాలు గిరిగిరా తిరిగితే మోటారు కారు బలాదూర్..' అంటూ 1970లలో ఓ సినిమా పాటలో హీరో రహదారులపై హుషారుగా రిక్షా తొక్కుతూ దాని ప్రాధాన్యం గురించి వివరించారు. ఎలాంటి ఇంధన ఖర్చులు లేకుండా పల్లెల్లోని చిన్నచిన్న గల్లీల్లోకి సైతం సులువుగా తీసుకెళ్లే వాహనం రిక్షా. ఈ కారణంతోనే పారిశుద్ధ్య సమస్యను అధిగమించేందుకు స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ప్రభుత్వం నవీపేట మండలానికి 52 మూడు చక్రాల రిక్షాలను రెండు నెలల క్రితం ఆయా పంచాయతీ కార్యాలయాలకు పంపిణీ చేసింది. వీటితో సులువుగా చెత్త సేకరణ జరుగుతుందని భావించిన అధికారులు వాటిని నడిపించే వారు దొరక్క సందిగ్ధంలో పడ్డారు. ఫలితంగా చెత్త సేకరణకు గ్రహణం పట్టుకుంది.

ఆదిలోనే హంసపాదు

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల కొరత కారణంగా పేరుకుపోయిన చెత్తను తొలగించడం పాలకవర్గాలకు సవాల్‌గా మారింది. మురుగుకాల్వల్లో నుంచి తొలగించిన చెత్తను మూడు, నాలుగు నెలకోసారి ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసుకుని తొలగించాల్సిన దుస్థితి అన్ని పంచాయతీల్లో నెలకొంది. ఎలాంటి ఇంధనం ఖర్చు లేకుండా వీధివీధిలోకి సులువుగా వెళ్లేందుకు రిక్షా అనువుగా ఉంటుంది.

మండలంలోని 24 పంచాయతీలకు 52 రిక్షాలు మంజూరు చేసినా వాటిని నడిపించే వారు లేకపోవడంతో ఎక్కడిక్కడే మూలనపడ్డాయి. పథకం ఆరంభంలోనే ఆగిపోయింది. నవీపేట మేజర్ పంచాయతీకి 10 రిక్షాలు అందజేసిన స్థానిక కార్యాలయం చెట్టు కింద వృథాగా పడి ఉన్నాయి.


నవీపేటలో మూలపడిన మూడు చక్రాల రిక్షాలు

తొక్కే వారేరి..?

రిక్షాలు నడిపించేందుకు పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇవ్వకపోవడంతో వాటి వినియోగం లేకుండా పోయింది. ఉపాధి కూలీలకు రిక్షాలను నడిపించే బాధ్యత అప్పగిస్తామని అధికారులు చెప్పినా ఆచరించకపోవడంతో వీటి కోసం వినియోగించిన నిధులు వృథా అవుతున్నాయి. ఒక్కో దానికి రూ.10 వేలు ఖర్చు చేసి చెత్తను తొలగించేందుకు అనువుగా తయారు చేసినా ఫలితం లేకుండా పోయింది. మూడు చక్రాల వాహనాల మరమ్మతులు చేసేందుకు అవసరమైన పరికరాలను సైతం అందజేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవడంలో సరైన ప్రణాళిక లేకపోవడంతో లక్ష్యం నీరుగారుతోంది.


రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

వృథాగా ఉంటున్నాయి

- బోయిడి శ్రీనివాస్, సర్పంచి, నందిగామ



ముందస్తు ప్రణాళిక లోపంతో పంచాయతీకి అందజేసిన రిక్షాలు వృథాగా పడి ఉంటున్నాయి. ఉపాధి కూలీలకు ఏడాది పాటు పని కల్పిస్తూ రిక్షా తొక్కడానికి అవసరమైన శిక్షణ ఇస్తే ప్రయోజనం ఉంటుంది. చెత్తను తొలగించేందుకు రూ.10 వేలకు పైగా వెచ్చించి తయారు చేసిన రిక్షాలు మూలనపడి ఉండటంతో స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యం నెరవేరడం కష్టమే.

ముందుకు రావడం లేదు

- హరిసింగ్, ఈవోపీఆర్డీ, నవీపేట



చెత్త సేకరణ కోసం మంజూరు చేసిన రిక్షాలను నడిపించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. తొక్కడం రాదంటున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. గ్రామాల్లో డంపింగ్‌యార్డులు పూర్తి కాకపోవడంతో సేకరించిన చెత్త ఎక్కడ వేయాలన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉపాధి కూలీలకు శిక్షణ ఇచ్చి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాను.

తాత్కాలిక సిబ్బంది పనితీరుపై సభ్యుల ఆగ్రహం

నవీపేట ఆస్పత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆస్పత్రిలో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సిబ్బంది పని తీరుపై వైద్యులతో పాటు సభ్యులు సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. నవీపేట ఆస్పత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం శనివారం స్థానిక దవాఖానాలో ఎంపీపీ రాజేంద్రకుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలని ఎంపీపీ సూచించారు. కాంటిజెన్సీ విధులు నిర్వహిస్తున్న గంగామణి, సత్యమ్మ, లక్ష్మి సమయపాలన పాటించడం లేదని, రోగులు, వైద్య సిబ్బందితో అమర్యాదగా ప్రవరిస్తున్నారని వైద్యురాలు ప్రమిదతో పాటు సభ్యులు ఆరోపించారు. పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు చెప్పినా వినడంలేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. ముగ్గురికీ శ్రీముఖాలు అందించాలని తీర్మానం చేశారు. ఆదివారం సైతం ఆస్పత్రిలో వైద్యులు విధులు నిర్వహించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని, ప్రసవ శస్త్రచికిత్సల విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు డిమాండు చేశారు. సమావేశానికి హాజరైన అదనపు జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ.. ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు సర్పంచి కపిల, తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీవో సాజిద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.


సలహా కమిటీ సమావేశానికి హాజరైన సభ్యులు

సామాజిక సేవలో ఫొటోగ్రాఫర్లు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ కంటి ఆస్పత్రి, ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పోలీసుస్టేషన్‌లో మొక్కలు నాటారు. చింతకుంటలోని వృద్ధాశ్రమానికి వితరణగా ఫ్యాన్లు పంపిణీ చేశారు. తమ వంతుగా సమాజానికి తోచిన సాయం చేయాలన్న ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సై గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


బోధన్ పోలీసుస్టేషన్ వద్ద మొక్కలు నాటుతున్న ఫొటోగ్రాఫర్లు


కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

సమస్యలు పరిష్కరించండి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని రాకాసిపేట్ శివారు కాలనీ ప్రజలు కమిషనర్ స్వామినాయక్‌కు విజ్ఞప్తి చేశారు. 'ఈటీవీ తెలంగాణ'లో శనివారం ఉదయం కాలనీ సమస్యలపై ప్రసారమైన కథనంపై స్పందించిన కమిషనర్ కాలనీని సందర్శించారు. స్థానికులతో సమస్యలపై ఆరా తీసి నమోదు చేసుకున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరారు. మురుగునీటి పారుదలకు తాత్కాలిక చర్యలు చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చారు.

నవరాత్రి ఏర్పాట్ల కోసం వినతి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ పట్టణంలో వినాయకచవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల కోసం బల్దియా నుంచి ఏర్పాట్లు చేయించాలని వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ ఛైర్మన్ ఎల్లయ్యకు వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ స్వామినాయక్‌కు సైతం విజ్ఞప్తి చేశారు. మండపాల వద్ద విద్యుద్దీపాల ఏర్పాటు, మొరం వేయించడం, పారిశుద్ధ్య సేవలందించాలని కోరారు. శోభాయాత్ర కొనసాగే రహదారులకు మరమ్మతులు చేయించాలని విన్నవించారు. భాజపా కౌన్సిలర్ ధర్మపురి, భజరంగ్‌దళ్ ప్రముఖ్ రాజు, జీవన్‌గౌడ్, సూరి, వినోద్, కృష్ణ, నాగరాజు ఉన్నారు.

బోధన్

ఆర్టీసీ సమస్యలపై పోరాటం

బోధన్ పట్టణం: విద్యార్థులు బస్సుల కోసం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. బోధన్‌లో బస్సుల కోసం పోరాటాలకు సంబంధించిన గోడప్రతులను శనివారం ఆయన ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, విద్యార్థులు పట్టణాలకు రావడానికి రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 21న డిపోల వద్ద, 24న ఆర్ఎం కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు వివరించారు. తెవివి ఉపాధ్యక్షుడు గౌతంకుమార్, కల్యాణ్ పాల్గొన్నారు.

1001కి చేరిన విద్యార్థులు



వెయ్యి ప్రవేశాలు దాటినట్లు ప్రకటిస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండేళ్లకు కలిపి విద్యార్థుల సంఖ్య 1001కి చేరుకోవడం శుభ పరిణామమని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఒడ్డెన్న పేర్కొన్నారు. కళాశాలలో శనివారం విద్యార్థుల సంఖ్య వెయ్యి మైలురాయి దాటిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యాపకులను అభినందించారు. ఆశించిన స్థాయిలో ప్రవేశాలు పెంచిన నేపథ్యంలో ఇక ఫలితాలపై ఆరంభం నుంచే దృష్టి సారించాలని సూచించారు. స్వతహాగా ఇంటర్ విద్యాధికారి అయినా.. తమ కళాశాల ప్రవేశాల సంఖ్య పెరగడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రవేశాల ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పాండురంగ, అధ్యాపకులు ప్రకాష్, శ్రీనివాస్, జగదీష్, శ్రీనివాస్, జియా ఉల్లాఖాన్ పాల్గొన్నారు.

ముగిసిన వేద ధర్మ ప్రచార మహోత్సవం



యజ్ఞం చేస్తున్న భక్తులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ ఆర్యసమాజ్ మందిరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రావణి ఉపాకర్మ వేద ధర్మ ప్రచార సప్తాహం శనివారంతో ముగిసింది. చివరి రోజు ఆచార్య వేదమిత్ర ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులు యజ్ఞంలో పాల్గొనగా ఆచార్యుడు ప్రవచనాలు వినిపించారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్ అధ్యక్షుడు ప్రదీప్‌గుప్తా, గుమ్ముల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నవీపేట సమాచారం

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే

బినోల(నవీపేట గ్రామీణం): గతేడాది వర్షాకాలంలో బినోల చెరువు కట్ట తెగిపోవడంతో ఆయకట్టు కింద దెబ్బ తిన్న పంటలకు ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

దర్యాపూర్(నవీపేట గ్రామీణం): శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని మండల కేంద్రంలోని దర్యాపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

హన్మాన్‌ఫారం(నవీపేట గ్రామీణం): పోతంగల్ పరిధిలోని హన్మాన్‌ఫారంలో మురుగుకాల్వలు అధ్వానంగా ఉండటంతో పలు చోట్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అబ్బాపూర్(బీ)(నవీపేట గ్రామీణం): అబ్బాపూర్(బీ) పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా ఇప్పటి వరకు నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై తండావాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

శ్రీరాంతండా(నవీపేట గ్రామీణం): మండలంలోని శ్రీరాంతండాలో శనివారం కురిసిన వర్షానికి అంతర్గత రహదారులు చిత్తడిగా మారడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు.

కురిసింది వానా..

బోధన్, బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: దోబూచులాడుతున్న మేఘాలు ఎట్టకేలకు వర్షించాయి. పక్షం రోజులకు పైగా ఒక్క గంట అయినా గట్టి వర్షం పడితే చాలన్నట్లు ఆశతో ఎదురు చూస్తున్న ప్రజలు, రైతులను అల్పపీడన ప్రభావం పుణ్యమాని వరుణుడు కరుణించడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. శనివారం ఉదయం నుంచి మొదలైన వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. చిరుజల్లుల్లా మొదలై క్రమంగా భారీ వర్షం కురిసింది. నెల రోజుల కాలంలో కురిసిన వర్షంలో ఇదే పెద్దది. పట్టణంలో రహదారులన్నీ జలమయమయ్యాయి. మురుగు కాల్వలు పొంగి ప్రవహిస్తున్నాయి.

రెంజల్: ముసురుతో కూడిన వర్షం కురవడంతో రైతులు ఊరట చెందారు. వరినాటిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.10 వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతాంగం వర్షాల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో కురిసిన వర్షం పంట పొలాలకు మేలు చేకూర్చింది. చెరువులు, కుంటల్లోకి స్వల్పంగా నీరు చేరుకుంది. మరో రెండురోజులపాటు ఇలాగే వర్షాలు కురిస్తే ఓ మోస్తరుగా నీరు వచ్చే అవకాశం ఉంది.

ఎడపల్లి: నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో వరి పంటలు ఎండిపోతున్న సమయంలో ఏకంగా ఐదు గంటలు వర్షం కురియడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లిలో 6 మి.మీ. వర్షపాతం నమోదైంది.



రైల్వేగేట్ వద్ద జలమయమైన ఖాళీ స్థలం



బస్టాండు సమీపంలో ప్రధాన రహదారిపై నిలబడిన నీరు

టీకా వేయించుకోవడం మరువద్దు



బోధన్‌లోని ఓ ప్రైవేటు బడిలో టీకాలు వేస్తున్న సిబ్బంది

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: నిర్ణీత గడువులోగా టీకాలు తీసుకోవడం మరువద్దని బోధన్ ఉప వైద్యాధికారి డాక్టర్ విద్య సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు తమ సిబ్బంది వచ్చి టీకా వేస్తారని చెప్పారు. తల్లిదండ్రులు అపోహలతో నిర్లక్ష్యం చేస్తే నష్టపోయేది చిన్నారులని పేర్కొన్నారు. శక్కర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత, లర్నర్స్ పాఠశాలల్లో శనివారం టీకాల కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. విద్యార్థులు టీకా తీసుకున్నామని నిర్ధరించే ధ్రువపత్రాలు జారీ చేశారు. లయన్స్‌క్లబ్ శక్కర్‌నగర్‌కు చెందిన ప్రతినిధులు సాల్మన్‌రాజు, మురళీధర్, విష్ణువర్ధన్ రెడ్డి, వైద్య పర్యవేక్షకురాలు నిర్మల పాల్గొన్నారు.

బోధన్ గ్రామీణం: బోధన్ మండలం పాండుఫారంలోని మదర్సా ఉర్దూ మాధ్యమ పాఠశాలలో శనివారం ఎంఆర్ టీకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య,ఆరోగ్యశాఖ, లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో సదస్సు చేపట్టారు. టీకా ప్రయోజనాలను సాలూర ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యురాలు అంబిక విద్యార్థులకు వివరించారు. అనంతరం వారికి టీకాలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు రవీందర్, లయన్స్ మొహినుద్దిన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శివతండా, నాడాపూర్(నవీపేట గ్రామీణం): పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకా తప్పనిసరిగా ఇప్పించాలని వైద్యుడు సంజీవ్‌కుమార్ సూచించారు. మండలంలోని శివతండా, నాడాపూర్ పాఠశాలల్లో శనివారం నిర్వహించిన టీకాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎంఆర్ టీకాపై తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఈ మేరకు ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఆనంద్, మంజుల, భవానీ, ప్రధానోపాధ్యాయుడు మురళీ, ఉపసర్పంచి అంబర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ముదిరాజ్‌లు

ఎడపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు శనివారం ఎడపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్‌లు వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అక్కడ జరిగిన వేడుకల్లో ఆయన్ను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సింగ్, సంతోష్, తులసీదాస్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న మండల ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

గోవుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి

సాటాపూర్(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని సాటాపూర్ గ్రామంలో ప్రతి శనివారం జరిగే వారాంతపు పశువుల సంతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. బక్రీద్ పండగ సమీపిస్తున్నందున సంతలో గోవుల విక్రయం జరుగకుండా శనివారం ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సంతకు వచ్చే మార్గాలైన నవీపేట, దూపల్లి, సాటాపూర్‌గేట్, కందకుర్తి, పెగడాపల్లి, ఫకీరాబాద్ మార్గాల్లో పోలీసులు పహారా కాశారు. పలువురు రైతులు సంతకు గోవులను విక్రయించేందుకు తేగా వారిని వెనక్కు పంపించారు. గోవులను కొన్నా, విక్రయించినా గోనిషేధ చట్టం కింద బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని సంతలో వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం రెంజల్ ఠాణాకు వచ్చిన గ్రామీణ సీఐ గోవర్ధన గిరిని పలువురు భాజపా నాయకులు కలిసి సంతలో గోవిక్రయాన్ని అరికట్టాలని కోరిన నేపథ్యంలో శనివారం పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

పండగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వినాయకచవితి, దేవీనవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎంపీపీ రాజేంద్రకుమార్‌గౌడ్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన శాంతికమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉత్సవాలు, పండగలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు. అధికారులు, పోలీసులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. శాంతికమిటీ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వినాయకుల ఊరేగింపు నిర్వహించే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని గణేశ్ మండపాల నిర్వాహకులు డిమాండ్ చేశారు. మంగళవారం అన్ని శాఖాధికారులతో మరో మారు సమావేశం నిర్వహిస్తామని తహసీల్దారు అనిల్‌కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచి కపిల, ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు, ఎంపీడీవో సాజిద్‌అలీ, ఎఎస్సై కుద్దూస్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజేంద్రకుమార్‌గౌడ్

EENADU CLASSIFIEDS



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



VEHICLES FOR SALE

Car for Sale 2006 M Santro Xing XD fully Condition, 4 Power windows, Music System, alloy Wheels (1 Lack, 15 K), ✆: 9581443555.



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400.

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com.

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

నిరుద్యోగులకు శుభవార్త తక్కువ పెట్టుబడితో మీరు జీవితంలో స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం ఆసక్తి గల వారు వేంటనే సంప్రదించండి. cell:90599 62194, 83286 85400.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సం॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930.

అదనపు సంపాదన: LIC ఏజంట్లు & ప్రతి ఒక్కరికి Star Health Ins. Co.లో Advisorగా చేరి అత్యధికంగా సంపాదించండి. సం॥ పురుషోత్తం MA, 25 Years Exp. in LIC. ✆: 9440090523.

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424.

FOR SALE

NZB కంఠేశ్వర్‌లో ఉన్న ఫాస్ట్‌పుడ్ సెంటర్ ఫర్నీచర్ మరియు అడ్డతో, మాస్టర్లు, క్లీనర్లతో సహా అమ్మబడును. సంప్ర॥ ✆: 8522002818, 9848971908.



Wallputty & Steel MYK Laticrete Wallputty Shreet MT(550), Distributor : Srisatyam Tils & Steels, Mubaraknagar, NZB. ✆: 9848940120.



3,500 రూ॥కే 8 కోర్సులు DCA, DEO, DTP, PGDCA, Tally/ C, Net, తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్. సంప్ర॥ చక్ర కంప్యూటర్స్, సుభాష్‌నగర్, వీక్లి బజార్, NZB. ✆: 8185900572.

MULTIMEDIA

Winners Multimedia Training in NZB 100% well settled Students, Graphic, Web-3D's Max, Revit, Autocad, Spoken English, Video Editing. ✆: 8790231004.



Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

Coaching for SI & Police Arithmetic & Reasoning VI to X Home Tuitions. Contact. ✆: 98492 92150.

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140.

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837.

HOME TUTIONS

NZB నాందేవ్‌వాడలో మార్నింగ్ 10 to 2 PM వరకు ట్యూషన్ చెప్పటానికి Govt. రిటైర్డ్ టీచర్ (Lady) కావలెను. Hindi & English. ✆: 9394688740, 9396423010.

DISTANCE EDUCATION

ద్రావిడ యూనివర్శిటి: Degree/ P.G., B.A., B.Com, B.Sc, B.LISc, M.LISc, MA, M.Com, M.Sc, MSW, MBA, HAIMA కాలేజి, స్టేషన్‌రోడ్, NZB. ✆: 9440229907, 9505000188.



ఘట్‌కేసర్, ఉప్పల్, కీసర, రాంపల్లి, బీబీనగర్, హయత్‌నగర్, అవుషాపూర్, మేడిపల్లి, ఆదిబట్ల, కొంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతలలో ప్లాట్లు కొనబడును. ఫోన్: 9347012992.

NZB నగరంలో 12 నుండి 25 లక్షలలోపు ఇల్లు/ప్లాట్ అమ్మదలచినవారు & తక్కువ ధరలో ప్లాట్ల పై ఇన్వెస్ట్ చేయదలచినవారు. సంప్ర॥ ✆: 9700677411.

ఘట్‌కేసర్, శ్రీనిధి నెస్ట్, ఇంపీరియల్ పార్క్, కోజీపార్క్, పారడైజ్‌పార్క్, మనోరూప, వినూత్న, హరిహర్ష, ప్రైడ్‌హోమ్స్‌లలో ప్లాట్లు కొనబడును. Ph: 9849040195.

FLAT FOR SALE

NZB కపిల హోటల్‌నందు IDBI బ్యాంక్ పైన 4th ఫ్లోరు 401, 1169 Sft 2 BHK ఫ్లాట్, చింతకుంటలో 32 ఎకరాలు 8 బోర్లతో వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. ✆: 9848798336, 9490209251.

Flat For Sale Flat No: 502, 950 Sft. 5th Floor, Satyam Apartment, Kanteshwar, Nizamabad. ✆: 9440060142, 8464848424.

మేడ్చల్ కోర్టు రోడ్‌లో KLR నగర్ 3rd ఫేస్ నందు అన్ని సదుపాయాలతో తక్షణ గృహనిర్మాణానికై అనువైన HMDA ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ కలదు. స్పాట్ Reg. ✆ 9030491367.

HOUSE FOR SALE

Independent Triplex Villa for Sale in Anthem Vistas at Kompally. Furnished 6920 Sq.ft, Constructed Area with 6 Bed Rooms, Genuine Buyers Contact: 9949777922 (Care Taker).

KLR Venture P.No. 563 G+1 200 Sqyds 3200 Sft 5 BHK 2nd Phase HMDA Layout Near Medchal Busstop ✆ 9490691388/ 9247860530.

Duplex Villas HMDA Gated @ Uppal Parvathapur. 22 Acres, 240 Villas, 100' Road, Nr. Banks, Schools, Shoppings etc. ✆ 9347170900.

NZB కంఠేశ్వర్‌లో 300 Sy E/F వీక్లీ మార్కెట్‌లో 70 Sy S/F ఇండ్లు అమ్మబడును. ఇండ్లు & ప్లాట్లు కొరకు సంప్రదించండి. ✆: 9440574435.

LAND FOR SALE

మేడ్చల్ రామయంపల్లి దగ్గర హైవే IInd బిట్ B.T.రోడ్‌కు కల 3 ఎకరాల మామిడితోట అమ్మకమునకు కలదు. ఎకరానికి రూ. 70 లక్షలు ✆ 9885715039.

NZB నుండి 15 కి.మీ దూరంలో, మోపాల్ నుండి డిచ్‌పల్లి మండలం, దూస్‌గాం వెళ్లేదారిలో 8 ఎకరముల వ్యవసాయ భూమి (2 బోర్‌బావులతో) అమ్మబడును. ✆: 9440032009.

1 ఎకరం 6 గుంటలు పొలం కాలూర్‌లో అమ్మబడును. NZBకి అతిదగ్గరలో 4 కిమీ దూరంలో ఉంది. సం॥ 9652200253, 9989910410.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050.

Plot Bearing Municipal Nos.No. 6-14-1-331/1B & 6-14-1331/1C,of 254.22 Sq.yds at Namdevwada Nizamabad Available for Auction Sale ✆ 9949901281.

కంఠేశ్వర్, మారుతినగర్ వెనుక గల 3 వైపుల 33 Ftల రోడ్డు & 40 Ft రోడ్ గల 1840 గ॥ లేఅవుట్ ప్లాటు డెవలప్‌మెంట్‌కు & 930 గ॥ ఈస్ట్ ఫేస్ ప్లాటు అమ్మకానికి కలదు. ✆: 9866379997.

హైదరాబాద్‌లో హయత్‌నగర్, బాటసింగారం, మౌంట్‌ఒపెర, తొర్రూర్, కోహెడ మజీద్‌పూర్, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945 / 9393523941.

మేడ్చల్‌లో SAR Developers నందు HMDA Approved Layout లో ప్లాట్లు బ్యాంక్‌లోన్స్‌తో అమ్మబడును. శాంతాబయోటెక్ రోడ్ ✆ 9642841199 , 040- 29701199.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049.

COMMERCIAL SPACE FOR SALE

Residential & Commercial G+1 Building Bearing Muncipal no. 7-1-1/5 & 7-1-1/5A of 1000 Sq.yds at Mirchi Compound Gunj, Nizamabad Available for Auction Sale. ✆ 9949901281.

LEASE / RENT

నిజామాబాద్, కంఠేశ్వర్ బైపాస్ రోడ్ కరెంటు సదుపాయంతో ఇండస్ట్రియల్ షెడ్డు మరియు 2000 గజాల స్థలం కంపౌండ్‌తో సహా లీజుకు ఇవ్వబడును. ✆: 9440499958.


WANTED

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766.

PROPERTY FOR SALE

బిల్డింగ్‌లు అమ్మబడును. నిజామాబాద్ నగరంకు ఆనుకొని ఉన్న ఖానాపూర్ బైపాస్ రోడ్‌కు ఆనుకొని ఉన్న మంచి రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా, ఆధునికంగా అన్ని సౌకర్యాలతో మంచి వాతావరణంలో నిర్మించిన బిల్డింగులు 2BHKతో 183 చ.గ. వైశ్యాలం గలది అమ్మబడును. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్ నెం: 9848031658.

బిల్డింగ్ ప్రాపర్టీ ఫర్‌సెల్. నిజామాబాద్ పట్టణంలోని Hyd రోడ్, కపిల హోటల్ ప్రక్కన గల SR మల్లయ్య కాంప్లెక్స్‌లో ఉన్న 313 గజాల కమర్షియల్ బిల్డింగ్ ప్రాపర్టీ అమ్మకానికి కలదు. ఆసక్తిగల వారు వెంటనే సంప్ర॥, సెల్: 9848256780, 9866423267.



నిజామాబాద్‌లో వినాయక్‌నగర్ లక్ష్మి TVS షోరూంపైన 2nd Floorలో సింగిల్ బెడ్‌రూం అద్దెకు ఇవ్వబడును. రెసిడెన్షియల్‌కు & కమర్షియల్‌కు అనువైనది. సం॥ ✆: 9949145708.

COMMERCIAL

ఆర్మూర్ మామిడిపల్లి V.P.S. స్కూల్ ఎదురుగా 1st ఫ్లోర్, రెండవ ఫ్లోర్ (1620 Sft.) గల ఇల్లు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. 9652525401.



Wanted Experienced Marketing Executives for Clifton Portable Geyser at Sara Traders, Kumargally, NZB. Conact Cell: 7893073163.

Wanted Teachers Similes Required Lady Teachers to Teach all Subjects Nursery to V Class. Smiles The School, Armoor. Con: 9849807700.

Experienced Farm Manager, Supervisor, General Assistant, Construction Contrctor wanted near Nizamabad. Good Salary send Biodata Photo, salary expected Demblas 6C/ 6FL Premkutir 177 Marine Drive 400020, atr9090@gmail.com

Wanted Experienced Lady Teachers to Teach all Subjects in E/M for I to V Classess Amma Maya Montessory School, Opp: SBH Lane, NZB. Contact: 7396795518.

Wanted Experienced Pharmacist/ Phrma AID, Contact: 9848078366, Email: naveen.bangari0207@gmail.com.

Work from Home Urgent Required, Wanted Data entry Opertors Android Mobile (or) Laptop (or) System work. ✆: 9618764369.

Primary and High School Teachers for all Subjects Retired/ Freshers through out Convent Graduates. ✆: 9912620525, 9848990533.

హైద్రాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కావలెను. భోజన వసతితోపాటు 8-9 వేల జీతం ESI, PF సౌకర్యం కలదు. 8143071029/ 9603571029.

లక్ష్మీ ఆటోమోటివ్స్ (మహింద్రా ట్రాక్టర్స్) NZB వారి నిజామాబాద్, ఆర్మూర్, కామారెడ్డి బ్రాంచ్‌లలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Bike తప్పనిసరి. ✆ : 7337363921, galibmm2017@gmail.com.

న్యూ బహుధన్య చిట్‌ఫండ్ (Opp. విజయ్ పబ్లిక్ స్కూల్, ముబారక్‌నగర్, NZB) లో పని చేయుటకు ABM, ఏజెంట్‌లు, ఆఫీస్ వర్కర్స్ కావలెను. ✆ : 9989514238, 9959296547.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com.

కామారెడ్డి నందు సిగరెట్ సేల్స్‌మెన్స్‌గా పని చేయుటకు కావలెను. జీ॥ 10 వేలపైన సం॥ హరిష్: 9666222327 మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆: 8520000017.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు Supervisors, Helpers, Incharges కావలెను. జీతం: 16,000+ O.T కలదు. రూం+ భోజనం ఫ్రీం. Cell: 81253 05238.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు 18 to 28 సం॥, సంపాదన: 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 76618 20432, 08462 - 237222.

లక్ష్మి TVS 2 వీలర్ షోరూమ్‌లో పనిచేయుటకు ఆఫీస్‌బాయ్, వాషింగ్ బాయ్ & సెక్యూరిటి గార్డ్ కావలెను. ఫొటో & బయెడాటాతో ఈ చిరునామాలో సంప్రదించగలరు. లక్ష్మి TVS, రాజీవ్‌గాంధి X రోడ్, వినాయక్‌నగర్, నిజామాబాద్. Cell: 9949145708.

Sri Sai Srinivasa Motors (TVS) షోరూం ఆర్మూర్‌నందు పనిచేయుటకు Salesmen, రిసెప్షనిస్ట్ (Lady), సర్వీస్ Advisors, వాటర్ వాషర్స్, Accountant (Tally) గలవారు కావలెను. ✆: 9666642224.

శ్రీ ధాత్రి చిట్‌ఫండ్ Pvt. Ltd. ఆర్యనగర్, నిజామాబాద్ బ్రాంచి నందు పనిచేయుటకు ABM (Asst. బిజినెస్ మేనేజర్) ఎంజెట్స్, ఆఫీస్ Assts. కావలెను. ఇంటర్వ్యూ తేది: 22/8/2017. ✆: 84669 96374, 90004 25351.

రాష్ట్రవ్యాప్తంగా GST ప్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ప్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633.

Wanted Sales Executives for Marketing of Detergent Cake, Detergent Powder, Dish Wash & Tea Powder. Experienced & Interested Candidates Cont: 9963721120, 9849662864.

Saraswathi Enterprises (ANIS09001-2015 Certified Company) Armoor. Required Office Assistants Male/Female, ✆: 8186956376.

NZB శ్రీజ చిట్‌ఫండ్‌లో పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్‌బాయ్స్, ABM's, ఏజెంట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. మంచివేతనం కలదు. ✆: 8466998078.

ఆర్మూర్‌లో గల ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్స్ మరియు సేల్స్‌గర్ల్స్ కావలెను. సంప్రదించండి. Cont. 9440131456.

చిన్నపిల్లల స్కూల్‌లో పనిచేయుటకు ఆయమ్మలు కావలెను. జీతం:- 4,500/-, బ్లోసమ్ స్కూల్, ప్రతిభ హాస్పిటల్ లైన్, ప్రగతినగర్, నిజామాబాద్. ✆: 8074081861.

స్కూల్‌లో Night watchman గా పనిచేయుటకు 35 సం॥పైన ఉన్నవారు కావలెను. జీతం : 4000, ✆: 9849105783.

C.A. ఆఫీస్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటింగ్ పై అనుభవం ఉన్నవారు, B.Com గ్రాడ్యుయేట్లు, టాక్స్ కన్సల్టెంట్‌గా స్థిరపడాలి అనుకునేవారు అర్జంటుగా కావలెను. సంప్ర॥ సోమవారం (10.30 am - 12 pm), సంప్ర॥ రోడ్‌నెం. 3, సరస్వతీనగర్, NZB. ✆: 08462-225302, 8074647616.

Wanted TATA ACE Driver and Sales Men, Aryan Agency, Gajulpet, Nizamabad. ✆: 9848610044, 8686573075.

"సంక్షేమ కాటేజ్ ఇండస్ట్రీస్" లో వివిధ పోస్టులలో పనిచేయుటకు (SSC-డిగ్రీ) పాస్/ఫెయిల్, (స్త్రీ/పు)లు కావలెను. మంచివేతనం, వసతులు కల్పించబడును. ✆: 9492419512, 9490553903.

లేడి కంప్యూటర్ ఆపరేటరు కావలెను. Tally, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉండాలి. ✆: 9849375163.

ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, క్లీనర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత భోజనం, రూము సౌకర్యం కలదు. సం॥. ✆: 8555003433/ 9912291977.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు "లేడి రిసెప్షనిస్ట్" కావలెను. సం॥.: 10:00 am to 1:00 pm, కామారెడ్డి. Cont: 8099566666.

FACULTY / TEACHERS

Wanted Incharge, Office Assistant & Teachers for English, Maths (Pre-Primary, Primary) for a School in Nandipet. Transportation will be Provided, ✆: 8688607403.

Wanted Lady Teachers to teach English & EVS up to V Class and Experienced Incharge also. Sahithi Vidyanikethan, Borgam (P), NZB. ✆: 9848582887.

DRIVERS

అర్హత కలిగిన స్కూల్ బస్సు నడుపుటకు డ్రైవర్ కావలెను. సంప్రదించండి. 9490815229, 9441585511.

Tata ACE నడుపుటకు అనుభవం కలిగిన (4 వీలర్ బ్యాచ్ నెంబర్) గల డ్రైవర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 9849375163.

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879.



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988.

24న డెయిరీ కోర్సుల్లో ప్రవేశాలకు తుది కౌన్సెలింగ్

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలో డెయిరీ కోర్సుల్లో ప్రవేశాలకు కామారెడ్డిలో ఈ నెల 24న తుదిదశ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు అసోసియేట్ డీన్ డా. మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి కళాశాలలో కౌన్సెలింగ్ జరగనుందన్నారు. మరిన్ని వివరాలకు 08468- 220993 లేదా హెచ్‌టీటీపీ:// టీఎస్ వీయూ. ఎన్ఐసీ. ఇన్ వెబ్ సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

పాలనాధికారి కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ

కామారెడ్డి, న్యూస్‌టుడే: ఈ నెల 25న నిర్వహించనున్న వినాయక చవితి పండగను పురస్కరించుకొని ప్రజలకు మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు పాలనాధికారి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేయనున్నామన్నారు. పాలనాధికారి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఆధార్, ఏదైనా గుర్తింపు కార్డు చూపాలన్నారు.

80వ రోజుకు రిలే దీక్షలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ... డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు శనివారం నాటికి 80వ రోజుకు చేరుకుంది. దీక్షలో ఎండీ జాఫర్, యూసుఫ్, ఉస్మాన్, ఎండీ యాకుబ్ కూర్చున్నారు. చాలా మంది పేద విద్యార్థినులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సాధన సమితి కన్వీనర్ నర్సయ్య, రవికుమార్, మోహన్‌రెడ్డి, రాజేశ్, నాగరాజురెడ్డి, శ్యాంరెడ్డి, రాజు, సైద్ తదితరులు పాల్గొన్నారు.

నిజమే కల్తీ చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అనే రసాయనాన్ని కలిపినట్లు ప్రయోగశాలలో తేలింది. అదేవిధంగా నూనెలో సున్నా శాతం కొవ్వు ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ రెండింటిపై కేసులు నమోదు చేయటంతో పాటు నోటీసులు జారీ చేశారు.

కల్తీలపై ఉక్కుపాదం మోపాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. పోలీసు శాఖకు క్రియాశీలక బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ కమిషనరేట్‌లో ప్రత్యేక కార్యదళం(టాస్క్‌ఫోర్స్) బృందాన్ని ఏర్పాటు చేసి వరుస తనిఖీలు నిర్వహించారు. బృందం ఇన్‌ఛార్జిలు వెంకటేశ్వర్లు, రాఘవేందర్, ఆహార తనిఖీ(ఫుడ్ ఇన్‌స్పెక్టర్)అధికారి అమృతశ్రీ నేతృత్వంలో పలు పప్పులు, నూనెల దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేశారు. అన్ని చోట్లా నమూనాలను సేకరించి నివేదికల కోసం హైదరాబాద్‌లోని ప్రయోగశాలకు పంపారు. నమూనాలకు(శాంపిళ్లు) సంబంధించి ప్రయోగశాల శనివారం రెండు నివేదికలు విడుదల చేసింది.

ఆ పప్పు హానికరమే

జులై 12న నిజామాబాద్ గంజ్‌లోని మురళీకృష్ణ ట్రేడర్స్‌లో అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పెసరపప్పు పెద్దఎత్తున కల్తీ జరిగినట్లు గుర్తించారు. అయితే ఆధారం లేనందున అన్ని పత్రాలు సేకరించి నమూనాలు(శాంపిళ్లు) ప్రయోగశాలకు పంపారు. తాజాగా నమూనాలకు సంబంధించి కల్తీ జరిగినట్లు నివేదికలో తేలింది. కాలం చెల్లిన, నాసిరకం పెసర పప్పుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని కలిపినట్లు వెలుగుచూసింది. ఈ మిశ్రమం తీసుకోవటం శరీరానికి అత్యంత హానికరమని నివేదిక తేటతెల్లం చేసింది. దీంతో అధికారులు తదుపరి చర్యల నిమిత్తం రంగం సిద్ధం చేశారు. మురళీ కృష్ణ ట్రేడర్స్‌తో పాటుగా ఖమ్మం నుంచి పప్పుని సరఫరా చేసిన సాయి శ్రీనివాస్ దాల్, జనరల్ మర్చంట్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. 'మీరు పప్పుని కల్తీ చేసి విక్రయిస్తున్నట్లు ల్యాబ్ నివేదికలో తేలింది. మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో' వివరణ తెలుపాలని ఆహార కల్తీ నియంత్రణ శాఖ నోటీసులు జారీ చేసింది.

కొవ్వు లేదని ప్రచారం

నిజామాబాద్‌లోని వేణు నూనె పరిశ్రమ(ఆయిల్ ఇండస్ట్రీస్)కు చెందిన మిల్లులో జులై 18న అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో అందుబాటులో ఉన్న వేణు గోల్డ్ సన్‌ఫ్లవర్ ఒకలీటరు నూనె సంచి(ప్యాకెట్)ని నమూనాగా తీసుకొని ప్రయోగశాలకు పంపారు. ఆ సంచిపై సున్నా శాతం కొవ్వు('జీరో కొలెస్ట్రాల్) ఉందని తప్పుడు ప్రచారం చేసినట్లు తేలింది. ఈ మేరకు నివేదికలో స్పష్టంగా వెల్లడించారు. వాస్తవానికి ప్రతీ నూనెలో కొవ్వు(కొలెస్ట్రాల్) ఉండి తీరుతుందని, కొవ్వు(కొలెస్ట్రాల్) శాతం ఉంటేనే నూనెగా అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే రీఫైన్డ్ చేసిన తర్వాత నాణ్యతగా మారుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ, సున్నా శాతం(కొలెస్ట్రాల్) ఉన్నట్లు ప్రచారం చేయటం, సంచిపై(ప్యాకెట్లపై) ముద్రించటం ప్రజల్ని మోసగించటమే అవుతుందని అధికారులు నిర్ధరణకు వచ్చారు. దీంతో యాజమాన్యానికి కూడా నోటీసులు జారీ చేశారు. కేసు నమోదు చేసి జేసీ కోర్టుకి సిఫార్సు చేయనున్నారు. అనంతరం నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విజయలక్ష్మి

నిజామాబాద్ విద్యావిభాగం, ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: ఉత్తమ బోధన.. అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించినందుకు 2016-17 విద్యా సంవత్సరానికి గాను నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కులాస్ పూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని విజయలక్ష్మి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ మేరకు హెచ్‌ఆర్టీపే నుంచి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2011-12 సంవత్సరంలో విజయలక్ష్మి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మన్ననలు పొందుతున్న విజయలక్ష్మి అవార్డుకు ఎంపికకావడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వినూత్న పద్ధతిలో విద్యను అందిస్తూ, పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేశారు.



విజయలక్ష్మి

తండ్రిబాటలో 'విజయ'ం..

నునుగోండ విజయలక్ష్మి ఇంటర్ వరకు ఎల్లారెడ్డిలోనే అభ్యసించారు. అనంతరం మెదక్ డైట్ కళాశాలలో టీటీసీ పూర్తి చేసింది. 1983లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించారు. తండ్రి వెంకటయ్యను స్ఫూర్తిగా తీసుకొని వినూత్న పద్ధతిలో బోధించడం ప్రారంభించారు. విద్యార్థుల హాజరుశాతం పెంపొందించడం, ఉత్తీర్ణత పెంచడంలో కృషి చేశారు.

అంజన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు



ఆలయం బయట మెట్లపై బారులు తీరిన భక్తులు

సారంగాపూర్(ఇందూరుగ్రామీణం), న్యూస్‌టుడే: నిజామాబాద్ మండలం సారంగాపూర్‌లోని హనుమాన్ ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో నిజామాబాద్ నగరంతోపాటు బోధన్, నాందేడ్, దెగ్లూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ మాస శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి సింధూరార్చన చేశారు. భక్తులు అభిషేకాలు చేశారు. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి వచ్చిన ఆలయ పీఠాధిపతి తీర్థంకర్ భక్తులకు ప్రవచనాలు వినిపించి ప్రసాదాలు అందజేశారు.



ప్రసాదాలు అందజేస్తున్న పీఠాధిపతి

వరుణుడు కరుణించె

(మొదటి పేజీ తరువాయి) వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారి నరేందర్ తెలిపారు. జిల్లా అంతటా దీని ప్రభావం కొనసాగింది. అన్ని మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కుంటలు, చెరువుల్లోకి వరదనీరు వచ్చి చేరింది. నగరంలోని నాలాలు నిండిపోయాయి.

పంటలను వదిలిన చీడపీడలు..

తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎండుతున్న పంటలకు ఈ వర్షంతో జీవం వచ్చింది. వానలు లేక, ఎండ ఉక్కపోతతో పంటలకు చీడపీడల తీవ్రత ఎక్కువైంది. వాటిని కాపాడుకునేందుకు పక్షం రోజులుగా అన్నదాతలు అష్టకష్టాలు పడ్డారు. ఈ భారీ వర్షంతో పురుగులు, తెగుళ్ల దూరమవుతాయని వ్యవసాయశాఖాధికారులు వెల్లడించారు. అలాగే ఈ భారీ వర్షం వరితో పాటు ఆరుతడిపంటలకు ప్రాణం పోసినట్లైంది. భూగర్భజలాలు కొంతలో కొంత వృద్ధి చెందవచ్చనే భరోసా వచ్చింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక వర్షం కావడం, మరో రెండు రోజులపాటు జిల్లాలో భారీవర్షాలు కురిస్తే ఖరీఫ్ గట్టెక్కవచ్చని రైతులు బావిస్తున్నారు.

మస్తు మత్తు వ్యాపారం

రెండు జిల్లాల్లో రూ.కోట్లలో గుట్కా విక్రయాలు

ఉమ్మడి జిల్లాలో గుట్కా వ్యాపారం లక్షలకు పడగలెత్తుతోంది.. పోలీసుల నామ మాత్రపు తనిఖీలు.. రాజకీయ నాయకుల హస్తంతో గుట్కా వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. నిషేధాన్ని బూచీగా చూపి వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. గుట్కా విక్రయాలను సుప్రీంకోర్టు నిషేధించినా ఇక్కడ మాత్రం అమలు కావడం లేదు.

కామారెడ్డి, న్యూస్‌టుడే, నిజాంసాగర్

జిల్లాలో గుట్కా వ్యాపారం మూడు పూలు.. ఆరు కాయలుగా సాగుతోంది. కొందరు రహస్యంగా తయారు చేస్తుండగా, మరికొందరు వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి భారీగా నిల్వ ఉంచుతున్నారు. ఇక్కడి నుంచి నమ్మకస్తుల ద్వారా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఈ వ్యాపారం రూ.కోట్లలో జరుగుతోంది. పోలీసులు, రెవెన్యూ , ఆహార తనిఖీ విభాగం అధికారులు ఠంచనుగా డబ్బులు తీసుకుంటూ కిమ్మనడం లేదు. లెక్క కోసం నామమాత్రంగా దాడులు చేసి కింది స్థాయి వ్యక్తులను పట్టుకొని కేసులు నమోదు చేసి చేతులు దులిపేసుకుంటున్నారు.

☛ ఆహార ఉత్పత్తుల ప్రమాణాల గురించి ఆహార భద్రత ప్రమాణాల నిబంధనలు-2011 చట్టం నిర్దేశిస్తోంది. దీని ప్రకారం పొగాకు, నికోటిన్ వంటి వాటిని ఆహార పదార్థాల్లో వినియోగించకూడదు. పైగా వీటిని తీసుకోవడం ప్రాణాంతకమైందని పలు నివేదికలు వెల్లడించాయి.

☛ జాతీయ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం దాదాపు 3095 రసాయనాలు పొగాకు ఉత్పత్తుల్లో ఉన్నాయి. వీటిలో 28 రకాల రసాయనాల వల్ల కేన్సర్ వస్తుందని



తేల్చారు. నోటి క్యాన్సర్‌ను గురవుతున్న వారిలో దాదాపు 90శాతం మంది వీటిని వినియోగంచడమే కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

☛ ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గతేడాడి దేశవ్యాప్తంగా వీటి అమ్మకాలను ఏ రూపంలో ఉన్నా పూర్తిగా నిషేధించింది.

పోలీసులు దాడులు చేస్తున్నా

☛ గుట్కాలపై నిషేధం ఉన్నప్పటికీ అక్రమార్జనకు అలవాటు పడ్డ వ్యాపారులు జుక్కల్ నియోజకవర్గంలో గుట్టు చప్పుడు కాకుండా గప్‌చుప్‌గా పెద్దఎత్తున వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. వీటి విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా దాడులు చేస్తున్నా వ్యాపారులు మాత్రం గుట్కాల విక్రయాలు మాత్రం ఆపడం లేదు.

బిచ్కుంద, పిట్లం కేంద్రాలుగా వ్యాపారం

☛ కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి అక్రమంగా గుట్కాలు, పాన్‌మసాలాలను తీసుకొస్తున్నారు. బిచ్కుంద, పిట్లం మండల కేంద్రాలను ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేసుకొని నిత్యం లక్షల వ్యాపారం నిర్వహిస్తున్నారు.

☛ ఈ రెండు మండలాల నుంచి నియోజకవర్గంలోని ఇతర మండలాలతో పాటు పక్కనే గల ఎల్లారెడ్డి, బాన్సువాడ తదిదర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన పట్టణాలకు సైతం సరఫరా చేస్తున్నారు.

☛ బిచ్కుంద మండల కేంద్రంలో ముగ్గురు నుంచి నలుగురు వ్యాపారులు గుట్కా ప్యాకెట్లను ఒకటి రెండింతల ధరతో విక్రయిస్తున్నారు.

☛ పిట్లం మండల కేంద్రంలో ఒక వ్యాపారి యథేచ్ఛగా గుట్కా విక్రయిస్తున్నారు.

వ్యాపారులపై నామమాత్రపు కేసులు

☛ జిల్లాలో కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్లలో ఆయా మండలాల్లో పోలీసుల దాడుల్లో పెద్ద మొత్తంలోనే గుట్కా ప్యాకెట్లు పట్టుబడినా ఏ ఒక్క వ్యాపారికి శిక్ష పడిన దాఖలాలు లేవు.

☛ నామమాత్రపు కేసులు నమోదు చేస్తూ చిన్నపాటి జరిమానా విధిస్తూ వదిలేస్తున్నారు.

☛ కామారెడి పట్టంలో గతంలో గుట్కా దందా చేస్తున్న ఓ వ్యాపారిని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఆ వ్యాపారి బెయిల్‌పై వచ్చి తిరిగి మళ్లీ గుట్కా సరఫరా చేస్తుండగా పోలీసులు ఇటీవల పట్టుకున్నట్లు తెలిసింది.

ఇక్కడి నుంచే సరఫరా

☛ జుక్కల్ నియోజకవర్గం కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల పక్కనే ఉండడం వల్ల ఈ ప్రాంతం నుంచి అక్రమ మార్గాల నుంచి నిత్యం ఈ ప్రాంతానికి గుట్కాలతో పాటు జర్దాలను సరఫరా చేస్తున్నారు.

☛ రెండు రుపాయలకు దొరికే ప్యాకెట్‌ను ఐదు రుపాయల వరకు విక్రయిస్తున్నారు. గుట్కాలు విక్రయించే వారు నూతన వ్యక్తులు ఎవరు వచ్చినా అమ్మడం లేదంటూ ప్రకటిస్తున్నా పాత వారికి మాత్రం దొంగచాటుగా విక్రయిస్తున్నారు.

ఇలా చేస్తేనే

గతంలో పలుచోట్ల గుట్కా విక్రయాలపై దాడులు జరిగినా వ్యాపారుల్లో ఎలాంటి భయం లేకపోవడం వల్ల అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. కేవలం చిన్న వ్యాపారులపై కేసులు చేయడం వల్ల బడా వ్యాపారులకు అడ్డుకట్ట పడటం లేదు. ఇప్పటికైనా బడా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.



బోధన్ కూరగాయల మార్కెట్‌లో దుస్థితి

■ చిన్న జీవితో.. పెద్ద నష్టం

దోమల దండు సమాజానికి పుండు..

– న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

■ దృష్టిసారిస్తే మేలు

■ నేడు దోమల నివారణ దినం

'వన్యమృగాల దాడిలో చనిపోతున్న వారికంటే ఆవాసాల్లో స్వేచ్ఛగా సంచరించే దోమలతో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్యే అధికం'. 'దోమ చిన్నదైనా కలిగించే నష్టం ఉగ్రవాదుల దాడికి సమానంగా ఉంటుందంటారు'. ఆలోచిస్తే ఈ వ్యాఖ్యలు నిజమేననిపిస్తుంది. దోమకాటుతో ఇంటి పెద్దను కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు.. జ్వరాల బారినపడి చికిత్స కోసం అప్పుల్లో కూరుకుపోయిన వారు.. మంచం పట్టిన వృద్ధులు, చిన్నారులు ఇలా అనేక మంది బాధితులు మన చుట్టూనే కనిపిస్తారు. వీటి నిర్మూలన కోసం స్థానిక సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ, ప్రజలు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా విజయం సాధించ లేకపోతున్నారు. దీనికి కారణం కొందరి అవగాహనారాహిత్యమే. ఒక చిన్న ప్రాణి ఇంతగా సామాజిక, ఆర్థిక వ్యవస్థపై చూపిస్తున్న దుష్ప్రభావాన్ని గుర్తించి దోమల నివారణ కోసం ఒకరోజు ఏర్పాటు చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడానికి నిర్ణయించారు. ఈ రోజు సందర్భంగా ప్రతిఒక్కరం దోమల నివారణకు సామాజికంగా, వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది.

వైద్య, ఆరోగ్యశాఖ పాత్ర..

కీటక జనిత వ్యాధుల నివారణ కోసం ఆరోగ్యశాఖ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేసింది. అదే జిల్లా మలేరియా విభాగం. ఇందులో పని చేసే సిబ్బంది కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గున్యా, ఫైలేరియా వ్యాధులను నివారించడానికి ముందస్తు చర్యలు చేపట్టడం ప్రధాన విధి. ఒకవేళ వ్యాధులు సోకితే చికిత్స ద్వారా నయం చేస్తూనే వ్యాప్తి చెందకుండా నిలువరించడం. ఉభయ జిల్లాల్లో పనిచేస్తున్న ఈ విభాగం క్లస్టర్ పరిధిలోని సబ్ యూనిట్ అధికారులకు మూడు నెలలకోసారి దోమల నివారణ మందు 5 లీటర్ల చొప్పున పంపిణీ చేస్తారు. సమస్యాత్మక ప్రాంతాల్లో దీనిని పిచికారి చేయిస్తున్నారు. అవేవంటే..

1. అబేట్: లార్వాను నాశనం చేయడానికి దీనిని కాలువల్లో పిచికారి చేస్తారు.

2. పైరిత్రం : దోమలను తరిమికొట్టడానికి ఇంట్లో గాల్లో పిచికారి చేస్తారు.

3. డీడీటీ : ఇంటి లోపలి గోడలపై పిచికారి చేస్తారు. దోమ నేరుగా వచ్చి డీడీటీ ఉన్న గోడపై వాలి నశిస్తుంది. ఇది ఒక్కసారి పిచికారి చేస్తే 45 రోజులు దోమలపై దాడి చేస్తుంది.

ఎస్సారెస్పీ వద్ద మలేరియా నివారణ కేంద్రం

ఎక్కువ నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో మలేరియా దోమలు వృద్ధి చెందుతాయి. ఈ కారణంతో మంచినీరు ఎక్కువ మొత్తంలో నిల్వ ఉండే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద మలేరియా నివారణ కోసం ప్రత్యేక కేంద్రాన్ని నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ పని చేసే ఇద్దరు పర్యవేక్షకులు, ఎనిమిది మంది సహాయ సిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టడం, జ్వరం సోకితే రక్తపూతలు సేకరించి వ్యాధి నిర్ధరిస్తారు. మలేరియా సోకితే సిబ్బందే స్వయంగా రోగి ఇంటికి వెళ్లి వారితో మాత్రలు తినిపిస్తారు. మలేరియా సోకితే 14 రోజులు కచ్చితంగా మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కరోజు విడిచినా మళ్లీ మొదటి నుంచి వాడాల్సి ఉంటుంది. అందుకే సిబ్బంది పర్యవేక్షణలోనే మాత్రలు తినిపిస్తారు.

బాధితులు ఇలా...



మూడు రకాల దోమలతో జిల్లా ప్రజలకు వ్యాపిస్తున్న వ్యాధుల్లో అధికారికంగా నమోదవుతున్న కేసులు కొన్నే. అనధికారికంగా వివిధ ప్రాంతాల్లో చికిత్స పొందుతున్నవారు పరిగణలోకి రావడంలేదు. అవి కలిపితే గణాంకాలు రెట్టింపవుతాయి. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో బాధితులు...

సంవత్సరం	డెంగీ	మలేరియా	బోదకాలు	చికున్ గున్యా
2015	357	75	-	-
2016	235	72	5300	1
2017- నిజామాబాద్	10	13	1	1
2017- కామారెడ్డి	4	22	-	-



ప్రజల పాత్ర...

దోమల నివారణలో ప్రభుత్వ యంత్రాంగం తీసుకునే చర్యలు కొంత మేరకే ప్రయోజనకరం. అధిక శాతం ప్రజలదే కీలకపాత్ర. బహిరంగ ప్రదేశాల్లో స్థానిక సంస్థలు నివారించగలుగుతాయి. ఇళ్లలోనే దోమల వృద్ధికి ఎక్కువ అవకాశాలున్న నేపథ్యంలో నివారించడంలో మనదే కీలకపాత్ర. ఎవరో వచ్చి చేస్తారులే అని నిర్లక్ష్యం చేస్తూ దోమలను పెంచి పోషిస్తున్నాం. ఇంట్లో దోమల వృద్ధికి అవకాశం కల్పిస్తూ వాటి నివారణకు కాయిల్స్, లిక్విడ్, బ్యాట్ వంటివి వినియోగిస్తున్నాం తప్ప ముందస్తు నివారణ చర్యలు అనుసరించడం లేదు.

ప్రణాళికలేవి?

స్థానిక సంస్థలు దోమల నివారణకు ముందస్తు ప్రణాళికలేవీ అనుసరించడం లేదు. అరుదుగా అదీ మలేరియా, డెంగీ జ్వరాలు నమోదైతే దోమల మందు వైద్య ఆరోగ్యశాఖ ప్రోద్బలంతో పిచికారి చేయిస్తున్నారు. వానాకాలంలో దోమలు వృద్ధి చెందడానికి ఆస్కారముంటుంది. ఈ నేపథ్యంలో నివారణ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాల్సి ఉన్నా ఆ దిశలో చర్యలుండటం లేదు.

ఏం చేయాలంటే..

◆ దోమలు పెరగకుండా ఫ్రైడే... డ్రైడే..

◆ వారంతో ప్రతి శుక్రవారం ఫ్రైడే..డ్రైడే ఆచరించాలని వైద్య, ఆరోగ్యశాఖ చెబుతోంది.

◆ ఈ రోజున ఇంట్లో వారం రోజులుగా నిల్వ ఉన్న నీటిని ఒలకబోయాలి.

◆ పాత్ర లేదా తొట్టిని అడుగు భాగంలో బాగా కడిగి ఆరబెట్టాలి.

◆ దీని వల్ల అంచుల్లో దాగుండే లార్వాను సైతం నాశనం చేయొచ్చు. ఆ తరువాత కొత్త నీటిని నింపాలి.

◆ ఆవరణలో టైర్లు, డబ్బాలు, కొబ్బరి బోండాలు వంటి వర్షపునీరు నిలిచే వస్తువులను తొలగించాలి. ◆ వాడని కూలర్లలో నీటిని తొలగించాలి.

◆ దోమలు వాలి గుడ్లు పెట్టకుండా నీటి నిల్వ పాత్రలపై మూతలు కప్పాలి. ◆ ఇంటి పరిసరాల్లో ఏ రకమైన చెత్త, వ్యర్థ జలాలు నిల్వ చేరకుండా చూసుకోవాలి.

◆ సాయంత్రం 5 నుంచి ఇంటి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి.

మొక్కలతోనూ నిలువరించవచ్చు



సింట్రోనెల్లా: గడ్డి మాదిరిగా తక్కువ ఎత్తులో పెరిగే ఈ మొక్క దోమకు ప్రధాన శత్రువు.



మేరీగోల్డ్ : బంతి మొక్కలు, బంతి పూల నుంచి వెలువడే వాసన దోమలకు పడదు. ఇవి ఉంటే పరారవుతాయి.



లెమన్ బామ్ : పుదీనా రకానికి చెందిన మొక్క ఇది. ఎటువంటి వాతారణంలోనైనా పెరగగలదు.



లావెండర్ : తులసి రకానికి చెందిన మొక్క. ఇది పెంచడం వల్ల దోమలు రావు.

ఇతర చిట్కాలు ఆచరిస్తే మేలు....



చాలా ఇళ్లలో విషపూరిత రసాయనాలతో తయారు చేస్తున్న దోమ చుట్టాలను వినియోగిస్తున్నారు. వాటితో శ్వాసకోశ, చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయన్న వాదన ఉంది. మనకు ప్రకృతిలో లభించే ఔషధగుణాలున్న మొక్కలతోనే దోమల నివారణకు ప్రయత్నించవచ్చు.

◆ నీరు నిల్వ ఉన్న గుంతల్లో వేప పిండి చల్లడంతో దోమల సంతతిని అరికట్టవచ్చు. ◆ నీరు నిల్వ చేసే ట్యాంకుల్లో 100 గ్రాముల తాజా వేప గింజల పొడిని చల్లితే దోమలు గుడ్లు పెట్టవు. ◆ 200 మి.లీ. వేప నూనెను 100 మి.లీ. కిరోసిన్‌లో కలిపి లాంతరులో పోసి ఇంట్లో దీపం వెలిగిస్తే ఆ పొగ వాసనకు దోమలు దరిచేరవు. ◆ 100 ఎంఎల్ కొబ్బరి నూనెలో 2 మి.లీ వేప నూనె మిశ్రమాన్ని కలిపి నిద్రపోయే ముందు కాళ్లు, చేతులకు రాసుకున్నా దరిచేరవు.

◆ చామంతి పూలను ఎండబెట్టి వాటికి కొంచెం పేడ కలిపి చిన్న చిన్న బిళ్లలుగా ఎండబెట్టాలి. వాటిని రాత్రి పూట వెలిగిస్తే వాసనకు దోమలు ఇంట్లోకి రావు. ◆ నిమ్మకాయను సగానికి కోసి దానిలో లవంగ మొగ్గను గుచ్చి వాటిని పగటి పూట గదిలో పెడితే డెంగీని వ్యాప్తి చేసే రకం దోమలు దరి చేరవు.







జిల్లాలో ఏ రకాలు ఉన్నాయి ?

వేల రకాల దోమలు మనుగడలో ఉన్నాయి. అందులో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలను వేధిస్తున్న వాటిల్లో మూడు రకాలే ప్రధానమైనవి.

1. ఏడిస్ ఈజిప్టై : డెంగీ, చికున్ గున్యా వైరస్‌లు వ్యాప్తి చెందిస్తాయి.

2. ఆడ అనాఫిలస్ దోమ : ఇది ఒకరి నుంచి మరొకరికి సోకే మలేరియా జ్వరానికి కారణం.

3. క్యూలెక్స్ : ఇది ఫైలేరియా(బోదకాలు) రావడానికి కారణం.



బోధన్‌లో ఆవాసాల మధ్య నిలిచిన మురుగు

ఇప్పుడేం చేస్తున్నారంటే...



దోమలతో వచ్చే జ్వరాలు నమోదైతే పరిసర ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. జ్వరం సోకిందని చెబితే వారి రక్తపూతలు సేకరించి వ్యాధి నిర్ధరిస్తున్నారు. ఇంటింటి సర్వేకు వెళ్లినప్పుడు ఇళ్లలో లార్వా వృద్ధికి అనుకూల వాతావరణం ఉందా అని పరిశీలిస్తున్నారు. అవసరమైతే సిబ్బంది దగ్గరుండి నీటిని ఒలకబోయించి లార్వాను నాశనం చేయిస్తున్నారు. అవగాహన కల్పిస్తున్నారు. అయితే పనిభారంతో సిబ్బంది పూర్తిస్థాయి దృష్టి సారించ లేకపోతున్నారు.

దోమ తెరలు కీలకం..

మురుగునీరు దోమలకు ప్రధాన స్థావరం. యుద్ధ వ్యూహంలో శత్రువు స్థావరాలపైనే దాడి చేయాలంటారు కదా.. . అలాగే మన శత్రువు దోమపై దాడి చేయాలంటే ముందుగా మురుగు ప్రాంతాలపైనే దృష్టి పెట్టాలి. ముఖ్యంగా మరుగుదొడ్ల గ్యాస్ గొట్టాలే దోమలకు ఆవాసాలుగా ఉంటాయి. వీటికి దోమ తెరలు బిగించాలి. ఇళ్లలో కిటికీలు, వెంటిలేటర్లు, తలుపులకు సైతం బిగించుకోవడం శ్రేయస్కరం. వీటి ద్వారా దోమలను వాటి స్థావరాల నుంచి బయటకు రాకుండా, ఇళ్లలోకి ప్రవేశించకుండా నిలువరించగలం.



ఆర్థిక భారం మోపుతోందిలా...

◆ మలేరియా సోకితే సకాలంలో నిర్ధరించి చికిత్స చేస్తే వైద్యుడి ఫీజు, రక్త పరీక్ష, మలేరియా మాత్రలకు రూ.1500 అవుతుంది. కొన్ని సందర్భాల్లో గుర్తించడంతో ఆలస్యమై తరువాత చికిత్సకు సుమారు రూ.15 వేల వరకు చేస్తున్నారు.

◆ డెంగీ అయితే ప్లేట్‌లెట్లు పడిపోయే స్థాయికి చేరితే కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.లక్షల్లో వ్యయమవుతోంది.

◆ రూ.12 లక్షలు.. జిల్లాలో 4 లక్షల కుటుంబాలున్నాయి. ప్రతి కుటుంబం దోమల నివారణకు వివిధ చుట్టలు, రసాయనాలు వినియోగిస్తున్నారు. ఈ లెక్కన రోజుకు రూ.3 చొప్పున ఖర్చు చేస్తే ఒక్క రోజులోనే రూ.12 లక్షలు కేవలం దోమల కోసమే ఖర్చు చేస్తున్నారు.

◆ రూ.28 లక్షలు... ఇదీ జిల్లాలోని ఒక నగర పాలక సంస్థ, మూడు మున్సిపాలిటీలు ఏడాదిలో కేవలం దోమల నివారణ కోసం వ్యయం చేస్తున్న సొమ్ము.





నియంత్రణలో స్థానిక సంస్థల పాత్ర...

స్థానిక సంస్థలంటే : మున్సిపాలిటీ, పంచాయతీలు ◆ వారానికోసారి డ్రైనేజీలు శుభ్రం చేయాలి. ◆ దోమల నివారణ మందు పిచికారి, ఫాగింగ్ చేయించాలి. ◆ బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ◆ తప్పని పరిస్థితిలో నీరు నిల్వ ఉంటే ఆయిల్ బాల్స్, గంబూసియా చేపలు వదలాలి. ◆ యాంటీ లార్వా కార్యక్రమాలు అమలు చేయాలి.

ఆరేళ్లకే ఆయుష్షు తీసిన డెంగీ



బీర్కూర్: అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారికి కుట్టిన దోమ డెంగీ రూపంలో ప్రాణం తీసింది. ముద్దులొలికే చిన్నారి మరణించి మూడేళ్లు కావొస్తున్న ఆ చిట్టి తల్లి జ్ఞాపకాలను తల్లిదండ్రులు గుర్తుచేసుకుంటూ బాధపడుతున్నారు. బీర్కూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన అజయ్-శోభ దంపతులకు చెందిన మొదటి కుమార్తె శ్రీజ (6) ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి విద్యనభ్యసించేది. ఆడుతూపాడుతూ తిరుగుతున్న ఆ చిన్నారికి దోమ కాటు వల్ల డెంగీ వ్యాధి సోకింది. వైద్యం కోసం తల్లిదండ్రులు రూ.లక్ష ఖర్చుపెట్టినా ప్రయోజనం లేకపోవడంతో చిట్టితల్లి ఆరేళ్లకు మృత్యుఒడిలోకి చేరింది. రెండో కుమార్తె సంధ్యకు (2) సైతం అదే సమయంలో డెంగీ సోకడంతో రూ.50 వేలు ఖర్చుపెట్టి ఆ పాపను బతికించుకున్నారు.



రోదిస్తున్న కుటుంబ సభ్యులు (పాతచిత్రం)

రూ.1.20 లక్షలు ఖర్చు



కామారెడ్డి పట్టణం: గత నెలలో దోమకాటుకు గురయ్యా. 10 రోజుల పాటు జ్వరంతో బాధపడ్డా. ఆ తర్వాత పరీక్షలు చేయించాలని వైద్యులు సూచించారు. దీంతో రక్త పరీక్ష చేయిస్తే డెంగీ నిర్ధరణ అయ్యింది. వారం రోజులు మందులు వాడినా తగ్గలేదు. అనంతరం రాజధానిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాను. రూ. 1.20 లక్షలు ఖర్చు అయ్యాయి. మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భారం దృష్ట్యా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. వ్యాధి లక్షణాలను పసిగట్టడంలో జాప్యం కారణంగా సమస్య తీవ్ర రూపందాల్చింది. మొత్తం మీద డెంగీ వస్తే లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. దోమల నియంత్రణలో మాత్రం యంత్రాంగం విఫలమవుతోంది. **- రామకృష్ణ**

ప్రతి నెలా రూ.4500



కామారెడ్డి పట్టణం: ఒక్క దోమకాటుకు 13ఏళ్ల కిందట ఫైలేరియా వ్యాధి వచ్చింది. ప్రతి నెల మందులకు రూ.4500 ఖర్చవుతోంది. అయినా వ్యాధి తగ్గలేదు. ఆ తర్వాత రాజధానిలో నారాయణగూడ ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించా. రూ.3లక్షల ఖర్చయింది. అయినా వ్యాధి తగ్గడం లేదు. మధుమేహం వచ్చింది. దీనికి ఖర్చు తడిసి మోపెడవుతోంది. నాకు ఇద్దరు పిల్లలు. కార్పెంటర్ పనిచేస్తుంటాను. ఆర్థిక కష్టాలు తీవ్రమయ్యాయి. నాకు ఎకరం భూమి ఉంది. పొలం పని చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వం మాలాంటి వారిని ఆదుకోవాలి.


- రాంచంద్రం, అడ్లూర్, ఎల్లారెడ్డి

రూ.50వేల వరకు ..

దోమకొండ: గత అక్టోబరులో మా కుమారుడు చరణ్‌తేజ(7), మా అన్న కుమార్తె చందన(10)లకు డెంగీ సోకింది. ప్లేట్‌లేట్లు తగ్గిపోయి వారు చాలా ఇబ్బంది పడ్డారు. కామారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజులు చికిత్సలు తీసుకున్నప్పటికీ తగ్గలేదు. హైదరాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాను. అక్కడ మూడు రోజులు చికిత్సలు చేయించాను. చివరకు చరణ్‌తేజ డెంగీ నుంచి కోలుకుని బయటపడ్డాడు. మా అన్న కూతురు చందన కుకామారెడ్డిలోనే నయం కాగా ఊపిరి పీల్చుకున్నాం. వారం రోజులు పిల్లల ఆరోగ్యంపై బెంగపడ్డాం. సుమారు రూ. 50 వేల వరకు ఖర్చు అయింది.



- పుల్గం నర్సింలు, దోమకొండ







నవ్యతగా నలుగురు మెచ్చగా...

వినాయక చవితి వచ్చేస్తోంది... నవరాత్రుల సందడి మొదలుకానుంది..
వీధులు..కాలనీలు..పల్లెలు..పట్నాలు గణనాథుని సేవలో నిమగ్నం
కానున్నాయి..ఇందులో యువకుల పాత్రే ఎక్కువ.. అయితే ఈ సారి
నవ్యతగా నలుగురు మెచ్చేలా ఉందాం
మట్టి గణనాథుడి విగ్రహాన్ని పూజిద్దాం
మండపాన్ని పచ్చదనంతో అలంకరణ చేద్దాం..
భజన చేద్దాం..సంస్కృతిని
భావితరానికి
తెలియజేద్దాం..ఏకమవుదాం..
'ఏకో'దంతుడిని పూజిద్దాం.

- న్యూస్‌టుడే, సదాశివనగర్

మట్టి విగ్రహాలే మేలు

శబ్దాలకు వీడ్కోలు పలికితే ప్రయోజనం

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

ట్రాఫిక్ కష్టాలు లేకుండా



1 నగరం, పట్టణాల్లో ప్రధాన కూడళ్ల వద్ద వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. రోడ్లపైనే ప్రతిష్ఠించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అలాకాకుండా కాలనీల్లో ఖాళీ స్థలంలో ప్రతిష్ఠిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేయవచ్చు. ఇందు కోసం నిర్వాహకులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాలి.

లడ్డూ అ'ధర'హో



2 వినాయకుడి చేతుల మీద భారీ సైజు లడ్డును పెడుతున్నారు. వీటిని వేలం వేస్తున్నాం. ఈ వేలం లక్షలు పలుకుతోంది.. భక్తుల మధ్య పోటీ పెరుగుతోంది. వినాయకుడికి ఉండ్రాలు అంటే అమితాసక్తి.. కాబట్టి చిన్నసైజులో ఉన్న ఉండ్రాలను పెట్టాలని వేదపండితులు పేర్కొంటున్నారు.

అదరగొట్టే అలంకరణలు



3 వినాయక విగ్రహ మండపాల అలంకరణ కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇవన్నీ పర్యావరణానికి హానీ చేసేవే. అలాకాకుండా మండపాలను మామిడి తోరణాలు.. ఆరటి ఆకులు.. పచ్చని గరికతో అలంకరించడం వల్ల ప్రశాంత వాతావరణం చేకూరడమే కాకుండా నిమజ్జన సమయంలో పర్యావరణానికి విఘాతం కలగకుండా ఉంటుంది.



కుప్రియాల్‌లో గతేడాది నెలకొల్పిన మట్టి వినాయకుడి విగ్రహం (దాచినచిత్రం)

చందా దందా సరికాదు



8 వినాయక చవితి రాగానే కొందరు యువకులు గణపతి విగ్రహాల ఏర్పాటుకు చందాలు ముక్కుపిండి వసూలు చేస్తుంటారు. ఇది స్థానికులకు ఇబ్బందిగా మారుతోంది. కొన్ని చోట్ల అయితే ఇంటికి ఇంత అంటూ డిమాండ్ చేస్తున్నారు. వీటికి స్వస్తి పలుకుదాం. భక్తిభావంతో ముందుకొచ్చే వారి నుంచి ఆర్థిక సహాయం కోరుదాం... అందరికీ ఆదర్శంగా నిలుద్దాం.

భజన, కోలాటం



7 వినాయక నవరాత్రులు రాగానే కాలనీల్లో 'యువ' సందడి నెలకొంటుంది. ఉదయం నుంచి రాత్రి వరకు మండపాల వద్దే యువకులు ఉంటారు. రాత్రి కాగానే సినిమా పాటలు పెట్టుకొని నృత్యాలు చేస్తున్నారు. అలా కాకుండా భజన.. కోలాటం వంటివి ఆహ్వానిద్దాం. వీటిని నిర్వహించడం వల్ల భావితరానికి సంస్కృతికి తెలుస్తుంది.

ఎత్తుకు పైఎత్తు

6 విగ్రహాల ఏర్పాటులో ఆసక్తికరమైన పోటీ ఉంటోంది. ముఖ్యంగా ఎత్తు విషయంలో పోటాపోటీగా ఉంటోంది. ఇందుకు లక్షలు వెచ్చిస్తున్నారు. ఒకరిని చూసి ఒకరు ఎత్తు విగ్రహాల కోసం ఆరాటపడటం ఆర్థికంగా కుంగదీస్తోంది. తక్కువ ఎత్తులో ఉండే మట్టి విగ్రహాలు నెలకొల్పడమే మంచిది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ గణపతి విగ్రహం ఎత్తు తగ్గిస్తున్నారు. దీనిని ఆదర్శంగా తీసుకొని ఎత్తు తగ్గిద్దాం.. తక్కువ ఎత్తులో ఉండే విగ్రహాల ఏర్పాటు వల్ల అన్ని రకాల ప్రయోజనకరంగా ఉంటుంది.

కాలుష్య నియంత్రణకు చొరవ చూపాలి



4 ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో కూడిన విగ్రహాలను నెలకొల్పడం వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతోంది. వీటిని చెరువులు, నదులు, కాల్వలో నిమజ్జనం చేయడం వల్ల జలవనరులు కలుషితం అవుతున్నాయి. అలాకాకుండా మట్టి విగ్రహాలను నెలకొల్పితే పర్యావరణానికి మేలు చేసినవాళ్లు అవుతాం.

బహు రూపాలు అవసరమా



5 ఇప్పుడు కొత్తకొత్త రూపాల్లో విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. బాహుబలి, మోదీ, కేసీఆర్, నెమలి, సింహం, పులి వంటి వివిధ రూపాల విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు. వినాయకుడికే తెలియని విభిన్న రూపాల విగ్రహాలు వస్తున్నాయి.. అలా కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించడం వల్ల భక్తిభావం పెరగడానికి అవకాశం ఉంటుంది.

ఆలోచిద్దాం.. పాటిద్దాం

మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పాలి. జిల్లా కేంద్రం, పట్టణాల్లో వీధికో విగ్రహం, గ్రామాల్లో గ్రామానికో విగ్రహం ప్రతిష్ఠించాలి. ఒక విగ్రహాన్ని మాత్రమే పెట్టుకొని ప్రతిష్ఠించడం వల్ల ఐక్యతాభావం పెరిగే వీలుంటుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించే విగ్రహాల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ప్రకృతి సహజ సిద్ధమైన మామిడి, అరటి, కొబ్బరి ఆకులు, పూలతో మండపాలను ముస్తాబు చేస్తే మంచిది. ఈసారి నిజామాబాద్ నగర పాలిక సంస్థతో పాటు కామారెడ్డి, బోధన్, ఆర్మూర్ బల్దియాల్లో మూడు వేల వరకు విగ్రహాలు నెలకొల్పుతారు.. ఇక గ్రామాల విషయానికి వస్తే 718 గ్రామ పంచాయతీల్లో 12,370 విగ్రహాలు నెలకొల్పే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఒక విగ్రహానికి రూ. ఐదు వేల నుంచి రూ. పది వేల వరకు వెచ్చిస్తున్నారు. ఇలా మొత్తం మీద దాదాపు రూ. 15.37 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. 5154 మండపాలను పరిశీలిస్తే.. ఒక్కో మండపంలో రూ. లక్ష వరకు ఖర్చు పరిగణిస్తే.. సుమారు రూ. 153.7 కోట్లు వెచ్చిస్తున్నారు.

9 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓం యూత్ క్లబ్, హిందూసేన, శివ యూత్‌క్లబ్‌ల యువకులు సొంత నిధులతో గణనాథులను ఏర్పాటు చేస్తున్నారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డిలో గత ఇరవై ఏళ్లుగా ఓం యూత్ క్లబ్ సభ్యులు చందాలు అడుగకుండానే వారి సొంత డబ్బులు వెచ్చించి వేడుకలు జరుపుతున్నారు. ఇదే గ్రామంలో పదిహేనేళ్లుగా ఇండియన్ యూత్‌క్లబ్, యువసేన సభ్యులు సొంత నిధులతో వినాయక విగ్రహాలను నెలకొల్పుతున్నారు. ఇతర గ్రామాల యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



మానవతా సదన్‌కు చేయూతనిస్తాం

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: అనాథల కోసం నాటి కలెక్టర్ యోగితా రాణా డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన మానవతా సదన్‌కు అన్ని విధాల చేయూతను అందిస్తామని పలు సంఘాల నాయకులు పేర్కొన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ నేతృత్వంలో రెవెన్యూ సర్వీస్, ఎంపీడీవోల అసోసియేషన్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సభ్యులు శనివారం సాయంత్రం కలెక్టర్ రవీందర్‌రెడ్డిని కలిసి ఈ విషయాన్ని తెలిపారు. అధికారులు రూ. 1000, ఎన్జీవోస్ ఉద్యోగులు రూ. 500, నాలుగో తరగతి ఉద్యోగులు రూ. 200 చొప్పున స్వచ్ఛందంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు కిషన్ తెలిపారు. సదన్‌లో ఉన్న చిన్నారులను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో తామంతా సృహృదయంతో ముందుకు వచ్చిన విషయాన్ని కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా ప్రధాన క్యార్యదర్శి సతీష్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

కలిసి ఉంటేనే అభివృద్ధి

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: అందరూ కలిసి ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మానిక్‌భవన్ పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తన నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నగర మేయర్ సుజాత, పారిశ్రామిక వేత్త కోలరామ్ గుప్తా, జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, భూమలింగం గుప్తా, గజవాడ హన్మంత్ రావు గుప్తా, సదానంద్, మోటూరి మురళీ, జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్, మేయర్ సుజాత



నిజామాబాద్ దేవీ థియేటర్ చౌరస్తా నుంచి అంగడి బజార్‌కు వెళ్లే దారిలో...



వర్షా నికి పైప్‌లో కూర్చున్న యువకులు..



ఫులాంగ్ చౌరస్తాలో పడిపోయిన ఎస్‌బీఐ బోర్డు



నగరంలో వర్షంలోనే మొక్కజొన్న కంకులు అమ్ముతున్న మహిళ

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట



నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో మోకాలి లోతు నిలిచిన వర్షం నీటిలో నుంచి వాహనదారుల రాకపోకలు



ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా వర్షం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో శనివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. కొన్ని సార్లు జోరుగా వర్షం పడింది. దీంతో కాలువలు, వాగులు పొంగిపొర్లాయి. కామారెడ్డి జిల్లా కేంద్రం, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జనజీవనం స్తంభించింది. ప్రాజెక్టుల్లోకి ఇప్పుడిప్పుడే వరద వస్తోంది. **– న్యూస్‌టుడే బృందం**



కామారెడ్డి స్టేషన్‌రోడ్డులో...



న్యూఎన్జీవోస్ కాలనీలో రోడ్డు నిండా పారుతున్న వర్షం నీరు



కామారెడ్డిలో...




కామారెడ్డి బతుకమ్మకుంట వద్ద...



నిజామాబాద్ నగరంలో వర్షపు నీటిలో ఇరుక్కుపోయిన ఆటో

పెర్కిట్‌లో...





కామారెడ్డి జిల్లా కేంద్రం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట



బాల్కొండలో వాహనాలు నిలిపేస్థలంలో జలమయం



బోధన్ ప్రయాణ ప్రాంగణంలో..



నందిపేట ప్రాంతంలో భారీ వర్షంలో ఇంటికి చేరుతున్న మేకల మంద

ప్రతిభ

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

⊛ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్



1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.

I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్	A) 1870
II) బొంబాయి అసోసియేషన్	B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్	C) 1852
IV) పూనా సార్వజనిక సభ	D) 1851

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.

I) జార్జి యూలె	A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ	B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు	C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు	D) కాన్పూర్

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు ఓట్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ఫిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'భిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్

27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతరం ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతరం ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి అలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతరం ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-3	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ
SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.

Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).

Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).

Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).

Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).

Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:

Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.

Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).



★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Prison = చెరసాల
- ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



- ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యదరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.
- ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ఫ్స్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.





విదేశం... విశేషం!



- రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.
- ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.
- దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

- ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.
- ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.
- ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

- ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.
- వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.
- ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

- మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.
- పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

- ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.
- దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ఫ్స్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- సీప పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

స్వచ్ఛ భారత్‌పై రైల్వే ఉద్యోగుల ర్యాలీ

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం మూడో రోజైన శనివారం కొనసాగింది. ముఖ్య అతిథిగా రైల్వే సీఎంఎం సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగులు, అధికారులు, నిజామాబాద్ లయన్స్ క్లబ్, నిజామాబాద్ డైమండ్ ఆధ్వర్యంలో స్టేషన్ నుంచి ప్రదర్శన ప్రారంభించారు. ఈ ర్యాలీ స్టేషన్ రోడ్డు, బస్టాండ్, ఆర్టీసీ డిపో రోడ్డు నుంచి తిరిగి రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్‌పై ప్రయాణికుల్లో అవగాహన కల్పించడంతో పాటు రైల్వే స్టేషనన్ను శుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 31 వరకు జరిగే ప్రదర్శనల్లో ప్రతి ఉద్యోగి పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. నిజామాబాద్ లయన్స్ క్లబ్ డైమండ్ సభ్యులు, గిరిరాజ్ కళాశాల విద్యార్థులు, రైల్వే స్టేషన్ మేనేజర్ జావిద్ హుసేన్, సీనియర్ మెకానికల్ సెక్షన్ ఇంజినీర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న రైల్వే ఉద్యోగులు

నేడు దూరవిద్యలో సీబీసీఎస్ అమలుపై సదస్సు

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే: అంబేడ్కర్ దూరవిద్య ప్రాంతీయ అధ్యయన కేంద్రం(గిరిరాజ్ కళాశాల ప్రాంగణం)లో ఆదివారం 'దూరవిద్యలో సీబీసీఎస్ విధానం అమలు'పై జిల్లాస్థాయి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు సహాయ సంచాలకులు డాక్టర్ సమ్మయ్య ప్రకటనలో తెలిపారు. యూజీసీ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానంలో బోధన జరుగుతుందన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో విధివిధాలను వివరిస్తామన్నారు. అధ్యాపకులు(కౌన్సిలర్స్) సమయానికి తప్పకుండా హాజరు కావాలని పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ. 6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
- ★ డా.ఈటీవి - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
- ★ మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ. 2:00)
- ★ ఆయుష్ (మ. 2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా. 9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకోరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, **మధ్యాహ్నం:** 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, **సాయంత్రం:** 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: **ఉదయం:** 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, **మధ్యాహ్నం:** 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES: **ఉదయం:** 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: **ఉదయం:** 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: **ఉదయం:** 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. మిరపనాట్ల సమయంలో మెలకువలు
2. జీవాల్లో మెరుగైన పునరుత్పత్తికి యాజమాన్యం
3. ఆయిల్ పామ్‌లో గెలకుళ్ళు నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



సైలేజి (పాతర గడ్డి): పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు

పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.



రకాలు: మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంయస్ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

ఎరువులు : హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను అఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

అంతరకృషి : పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.



గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.



మహారాష్ట్రలో నిలిచిపోయిన లెండి ప్రాజెక్టు పనులు



మేనూర్ వద్ద ముళ్ల పొదలతో నిండిపోయిన ప్రధాన కాలువ



సోనాల శివారులో ఆనవాళ్లు కోల్పోతున్న కాలువ

కాల్వల నిర్మాణం కాదు లెండి

షోకేస్

మూడు దశాబ్దాలైనా ఇంకా లెండి ప్రాజక్టు అడుగులు తడపడుతూనే ఉన్నాయి. అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం మహారాష్ట్రతో కలిసి లెండి నదిపై మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలుకా గోనేగావ్ సమీపంలో అంతర్ రాష్ట్ర లెండి ప్రాజెక్టు నిర్మాణం మొదలెట్టారు. తెలంగాణలోని మద్నూర్, బిచ్కుంద మండలాల్లో కలసి 22వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గత 30 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు పనులు ఆగుతు..సాగుతునే ఉన్నాయి. అక్కడి ప్రభుత్వ మహారాష్ట్రలో భూ నిర్వసితులకు నష్టపరిహారం అందించకపోవడంతో గత మూడేళ్లుగా అక్కడి ప్రజలు పనులు నిలిపివేశారు. మద్నూర్, బిచ్కుంద మండలాల రైతులకు సాగునీరు అందించేందుకు ప్రధాన కాల్వల పనులను గత మూడేళ్ల క్రితం తవ్వడం మొదలెట్టారు. దీంతో ఎక్కడి కాలువ పనులు అక్కడే ఉన్నాయి. ఇంకా ప్రధాన కాలువ పనులు పూర్తికాలేదు. మద్నూర్, పెద్దశక్కర్గ, సోనాల, మేనూర్, సలాబత్‌పూర్ గ్రామాల శివారుల్లో తవ్విన ప్రధాన కాలువల్లో ముళ్లపొదలు పెరిగి పోయి ఆనవాళ్లు కనిపించడం లేదు. మట్టితో కూరుకుపోతున్నాయి. తవ్విన కాలువలను కొందరు రైతులు మూసేసి పంటలు పండించుకుంటున్నారు. 30 ఏళ్లుగా సాగునీరు అందిస్తామని అధికారులు, నాయకులు హామీలు ఇస్తున్నారు తప్పా నీళ్లు మాత్రం వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఇక్కడి రైతులు లెండి ప్రాజెక్టుపై ఆశలు వదులుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, మద్నూర్



సలాబత్‌పూర్ వద్ద ఏర్పాటు చేసిన లెండి బోర్డు

నూతన చట్టాలపై అవగాహన తప్పనిసరి: సీపీ

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: పోలీసులు, పీపీలు నూతన చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సీపీ కార్తికేయ సూచించారు. శనివారం నిజామాబాద్ కమిషనరేట్ సమావేశ మందిరంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పోలీసు సిబ్బంది, పీపీలకు 'రిమాండ్, బెయిల్ మంజూరు నిరాకరణ' అనే అంశాలపై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సాక్ష్యాధారాల కోసం ఎలాంటి సమయం వృథా చేయకుండా జాగ్రత్త పడాలన్నారు. అనంతరం కొత్తగూడెం అదనపు పీపీ వెంకటేశ్వర్లు కార్యశాలలో సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీపీలు శివకుమార్, మోహన్, సీఐలు, ఎస్సైలు, డీడీ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్స్ శశికిరణ్ రెడ్డి, పీపీలు మధుసూదన్‌రావు, రత్నాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శేరి రమేశ్, ఆవుల అశోక్, అమృతరావ్, మోహన్‌రావు, పోశెట్టి, ఏపీపీలు కిరణ్ కుమార్ రెడ్డి, జియారామ్ నాయక్, శ్రీనయ్య, హరికృష్ణ, ప్రవీణ్ నాయక్, రమణి, రజని, రహీముద్దీన్, వీరయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ కార్తికేయ, చిత్రంలో ఇతర అధికారులు

ఆర్టీసీ బస్సుల కోసం పోరాడుదాం

శివాజీనగర్ : గ్రామాల నుంచి నగరంలోని విద్యా సంస్థల్లో విద్య నభ్యసించేందుకు వచ్చే విద్యార్థులు తీవ్ర బస్సుల కొరతను ఎదుర్కొంటున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ అన్నారు. శనివారం నగరంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్టీసీ 'బస్సుల కోసం పోరాడుదాం' గోడప్రతులను ఆవిష్కరించారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, ఉచితంగా బస్ పాస్‌లు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలనే డిమాండ్లతో ఈ నెల 21న బస్ డిపోలు, 24న ఆర్.ఎం కార్యాలయాలు ముట్టడించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర అధ్యక్షులు కల్పన, కార్యదర్శి సుజీత్, నాయకులు ప్రణయ, లింబాద్రి, సుశీల, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మపురి చక్రంగుడిలో సుదర్శన మహా యజ్ఞంలో పూజలు చేస్తున్న భక్తులు

చక్రంగుడిలో సుదర్శన మహా యజ్ఞం

నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి శ్రీలక్ష్మీ ఆండాళ్ సమేత వెంకటేశ్వరాలయం(చక్రంగుడి)లో కొనసాగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శ్రావణ మాసం చివరి శనివారం ప్రత్యేకంగా సుదర్శన మహా యజ్ఞం, కలాశాభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కందాళై నాగరాజాచారి పౌరోహిత్యంలో భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. సామూహికంగా విష్ణుసహస్ర నామ పారాయణాలు, మంగళహారతులు సమర్పించారు. భజనలు ఆలపించారు. అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు.